నవతెలంగాణ
మెదక్
బుధవారం | 19 మార్చి 2025 | www.navatelangana.com

బడ్జెట్‌లో.. నిధులిచ్చేరా..!



- పెండింగ్‌లో బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్టులు
- గౌరవెల్లి పంట కాల్వల పనులు...
- నల్లవల్లి డంపింగ్ యార్డ్ రద్దుకై జేఏసీ ఉద్యమం
- కనీస వేతనాలివ్వాలని అంగన్వాడీలు, ఆశాల ఆందోళనలు
- ప్రభుత్వ భవనాలు, సమీకృత మార్కెట్లు, షాంపింగ్ కాంప్లెక్స్‌లు
- నిధుల్లేక ఆగిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు
- నక్కవాగు ప్రక్షాళన...మంజీరా పరిరక్షణ
- మియాపూర్-సంగారెడ్డి వరకు మెట్రో లైన్ విస్తరణ
- సిద్దిపేట వెటర్నరీ కళాశాల, వెయ్యి పడకల ఆసుపత్రి భవనం
- మెదక్ పట్టణానికి బైపాస్ రోడ్డు...రహదారుల విస్తరణ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

శాసన సభా సమావేశాల్లో పలు ప్రజా సమస్యలపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కొన్ని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నందున ఉమ్మడి మెదక్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బసవేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులు, గౌరవల్లి ప్రాజెక్టు పరిధిలో పంట కాల్వల నిర్మాణం కోసం నిధులు కావాలి. చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రజలు పోరాడుతున్నారు. ప్యారానగర్-నల్లవల్లి డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని జేఏసీ ఉద్యమిస్తుంది. కనీస వేతనాలు నిర్ణయించాలని అంగన్వాడీలు, ఆశాలు ఆందోళన చేస్తున్నారు. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల్ని సవరించాలని కార్మికులు పెద్ద ఎత్తున పోరడుతున్నారు. గత ప్రభుత్వం వదిలేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం నిధులిస్తే తప్ప పూర్తవ్వవు. మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు మెట్రోలైన్ విస్తరణకు నిధులు కేటాయించాలి. సిద్దిపేటలో వెటర్నరీ కళాశాల, వెయ్యి పడకల కళాశాల ఆసుపత్రి పనులు పూర్తి చేయాలి. మెదక్ పట్టణానికి బైపాస్ రోడ్డు వేయలని ప్రతిపాదనలున్నా ఆచరణకు నోచలేదు. పలు రోడ్ల విస్తరణ, నిర్మాణానికి నిధుల్లేవు. కాలుష్య కోరల్లో చిక్కిన నక్కవాగును ప్రక్షాళన చేసి మంజీరను పరిరక్షించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి. పలు చోట్ల ప్రభుత్వ కార్యాలయాల భవనలు, సమీకృత మార్కెట్లు, షాంపింగ్ కాంప్లెక్స్‌కు నిధులివ్వాలి. ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సి ఉంది. ఇవన్నీ పరిష్కారం అయ్యేందుకు బడ్జెట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రయత్నించాల్సి ఉంది.

సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణ



గత ప్రభుత్వమే కాదు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా మెట్రో లైన్ విస్తరణ గురించి మాట్లాడారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు విస్తరిస్తామని బీఆర్ఎస్ ప్రకటించగా సంగారెడ్డి, నందికంది వరకు విస్తరిస్తామని కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి ప్రకటించారు. మెట్రోలైన్ విస్తరణ కోసం సీపీఐ(ఎం) పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు పాదయాత్ర చేసిన తర్వాతే పాలకుల్లో కదలిక వచ్చింది. ఇటీవల కూడా అనేక సార్లు ధర్నాలు చేసింది. విద్య, వైద్య, పారిశ్రామిక, రియల్ ఎస్టేట్ రంగాల్లో విస్తరిస్తున్న సంగారెడ్డికి మెట్రో విస్తరణ ఎంతో అవసరముంది.

మంజీర పరిరక్షణ... నక్కవాగు ప్రక్షాళన



తాగు, సాగునీటినందిస్తున్న మంజీరాను పరిక్షించుకునేందుకు నక్కవాగును ప్రక్షాళన చేయాల్సి ఉంది. పారిశ్రామిక రసాయన వ్యర్థాలు చేరి నక్కవాగు పూర్తిగా కలుషితమైంది. సమీపంలో ఉన్న చెర్వులు, కుంటలు సైతం కలుషితమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళన మాదిరే మంజీరా ప్రక్షాళన కోసం నిధులివ్వాలి. జహీరాబాద్ వైపు నుంచి వచ్చే రసాయనాలు, పటాన్‌చెరు నుంచి వచ్చే వ్యర్థాల వల్ల మంజీర జలాలు కలుషితమవుతున్నాయి. పారిశ్రామిక వ్యర్థాలను అరికట్టడంతో పాటు నక్కవాగును ప్రక్షాళన చేయడం ద్వారా మంజీర స్వచ్ఛతను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. సీపీఐ(ఎం) ఇటీవల నక్కవాగు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ధర్నాలు చేసింది. క్షేత్ర పరిశ్శలన చేసి కలుషిత జలాలను కలెక్టర్, పీసీబీ అధికారులకు తెలియచేసింది.

పెండింగ్ ప్రాజెక్టులకు నిధులివ్వాలి



సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండడం వల్ల సంగారెడ్డి జిల్లా రైతాంగం అల్లాడుతుంది. రూ.4 వేల కోట్ల వ్యయంతో ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల్ని పూర్తి చేసేందుకు సరిపడ నిధులు కేటాయించాలి. ప్రాజెక్టులు పూర్తయితే కరువు పీడిత ప్రాంతాలుగా ఉన్న నారాయణఖేడ్, జహీరాబాద్, సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాల్లో 4 లక్షల ఎకరాలకు సాగునీరందుతది. ఏడదిన్నర పాలనలో రెండు ప్రాజెక్టులకు నిధులివ్వలేదు. హుస్నాబాద్ ప్రాంతంలోని గౌరవల్లి ప్రాజెక్టు పరిధిలో పంట కాల్వలకు నీరిచేందుకు కాల్వల పనులు చేయాలి. అందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. నారాయణఖేడ్ ప్రాంతంలోని పొలాలకు నీరందేందుకు నల్లవాగు పనులు పూర్తి చేయాలి. చేర్యాల ప్రాంతంలో ఉన్న పంట కాల్వలను పూర్తి చేయాలి.

వైద్య, విద్యాభివృద్ధికి నిధులలేమి



ఉమ్మడి జిల్లాలో పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధికి నిధుల కొరత ఉంది. గతంలో మన ఊరు మన బడి కింద 444 స్కూళ్లను ఆధునీకరించారు. మిగతా స్కూల్స్‌కు నిధుల్లేక పనులు చేయలేదు. అన్ని స్కూల్స్‌ను ఆధునీకరించేందుకు అవసరమైన నిధులివ్వాలి. మెదక్ మెడికల్ కళాశాల భవనాలు, సిద్దిపేట మెడికల్ కళాశాల వెయ్యి పడకల ఆసుపత్రి భవనం, వెటర్నరీ కళాశాల పనులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలి. సంగారెడ్డి, నర్సాపూర్, జహీరాబాద్ ఇతర పట్టణాల్లో సమీకృత మార్కెట్ భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధుల్లేక ఆగిపోయాయి. నారింగ వాగు మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దడం, మెదక్ పట్టణానికి బైపాస్ రోడ్డు విస్తరణ, మూడు జిల్లాల్లో రహదారుల విస్తరణ, నిర్మాణం, నారాయణఖేడ్‌లో ఉపాధి కోసం వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కోసం నిధులివ్వాలి. సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్, ఇతర ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులివ్వాలి. పూర్తయినవి అర్హులకు కేటాయించాలి.

ప్యారానగర్ డంపింగ్ యార్డ్ రద్దుకై ఉద్యమం



గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్, నల్లవల్లిలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని జేఏసీ పెద్ద ఎత్తున పోరాడుతుంది. సీపీఐ(ఎం) కలెక్టరేట్, పీసీబీ ఎదుట ధర్నాలు, సంతకాల సేకరణ, దీక్షలు, కరపత్రాల పంపణీ, జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ పరిశీలన వంటి ఆందోళనలు చేపట్టింది. ఇతర రాజకీయ పార్టీలు సైతం డంపింగ్‌యార్డ్‌ను రద్దు చేయాలని పోరాటంలో కలిసి నడుస్తున్నాయి. పచ్చటి పొలాలు, స్వచ్ఛమైన అటవీ ప్రాంతాన్ని కాలుష్యభరితం చేయొద్దని జనం కొట్లాడుతున్నారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అసెంబ్లీలో డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయం ప్రకటించాలి.

కనీస వేతనాల పెంపు కోసం కార్మికుల పోరాటం

బడ్జెట్ సమావేశాల్లోనే కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలకు కనీస వేతనం రూ.26 ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని సీఐటీయూ పోరాటాలు చేసింది. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల జీవోను సవరించాలని కార్మికులు దశల వారిగా పోరాడుతూ వస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రాజెక్టుల్లో స్కీం వర్కర్లుగా ఉన్న అంగన్వాడీలు, ఆశాలు సైతం కనీస వేతనం రూ.26 వేలివ్వాలని రెండు మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తున్నారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ, కాంట్రాక్టు కార్మికులు సైతం అనేక రూపాల్లో వేతనాల పెంపు కోసం పోరాడుతూ వస్తున్నారు. లక్షలాది మంది కార్మిక వర్గమున్న ఉమ్మడి మెదక్ జిల్లాలో కనీస వేతనాల సమస్య ప్రధానమైనదిగా ఉన్నది.

పీఎం శ్రీ పథకం రద్దు చేయాలి

కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి
ప్రతీనెల రెగ్యులర్‌గా వేతనాలు ఇవ్వాలి
సీఐటీయూ రాష్ట ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్.

నవతెలంగాణ-సంగారెడ్డి

కనీస వేతనం 26,000 ఇవ్వాలని.. పీఎం శ్రీ పథకం రద్దు చేయాలనీ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ఎదుట 48 గంటల ధర్నా మంగళవారానికి రెండోరోజు చేరుకున్న సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్ ఆయాలు అనేక ఏండ్లుగా పనిచేస్తున్నా.. నేటికీ కనీస వేతనం అందకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరే కారణమన్నారు. ఐసిడిఎస్ బలోపేతం కోసం నిర్ణయాలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ను నిర్వహించడానికి కొత్త కొత్త పథకాలను తెస్తుందన్నారు. వేతనాలకు పెంపు సాధ్యం కానీ మోడీకి ప్రయివేటు పరం చేసే ఆలోచన ఎక్కడిదని ప్రశ్నించారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు.



రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ అసెంబ్లీ సమావేశంలోనే చర్చించి వేతనాల పెంపు కోసం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలోనే ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.



అనంతరం టెంటు వద్దకే ఐసిడిఎస్ పిడి లలిత కుమారి రావడంతో ఆమెకు వినతి పత్రం అందజేశారు. తన పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తానని ఇతర సమస్యల కోసం ప్రభుత్వానికి నివేదిస్తానని హామీని ఇచ్చారు. దీంతో రెండు రోజుల ధర్నాతో విరమించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేశం జీ .సాయిలు, నాయకులు రాజయ్య ప్రవీణ్, యాదగిరి, నాగేశ్వరరావు, మైపాల్, విద్యాసాగర్, బాబురావు, రమేష్ ,అంగన్వాడి యూనియన్ నాయకులు శశికళ, మంగా, ఏసు, మని, విజయలక్ష్మి, శోభ, ఇందిరా, శాతమ్మ అంగన్వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'గీతం'కు నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ గ్రాంట్

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదుకు మరో ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సంస్థ మంజూరు చేసింది. భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగం (డీఎస్టీ)లోని అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజాకు ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టును మంజూరు చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. తిరిగే వక్ర మైక్రో పైపులలో ప్రవాహ అస్థిరతల అధ్యయనం పేరిట చేపట్టే ఈ ప్రాజెక్టు, అధునాతన సంఖ్యా, విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి మైక్రోడొమైన్‌లలో ద్రవ ప్రవాహ ప్రవర్తనను మూడేళ్ల కాల పరిమితితో పరిశోధించడానికి ఉద్దేశించినదన్నారు. మైక్రోఫ్లూయిడిక్స్, సంబంధిత రంగాల్లో కీలకమైన అనువర్తనాలను కలిగి ఉన్న ప్రవాహ అస్థిరతలపై చేపట్టే ఈ పరిశోధన, దీనిపై లోతైన అవగాహనను అందిస్తుందని అభిలషిస్తున్నామన్నారు. ఈ పరిశోధనలో డాక్టర్ రెజాకు సహాయకారికి ఉండేందుకు జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) అవసరమని తెలి పారు. ఎంటెక్ లేదా ఎమ్మెస్సీ (గణితం) ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై, గేట్ లేదా నెట్ అర్హతతో పాటు మ్యాట్ ల్యాబ్ ప్రోగ్రామింగ్ లో ప్రావీణ్యం ఉన్న 32 ఏళ్ల వయస్సు లోపు వారు (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులు, మహిళలకు ఐదేళ్ల సడలింపు ఉంటుంది) దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జేఆర్ఎఫ్‌గా ఎన్నికైన వారికి నెలవారీ రూ.37 వేల భత్యంతో పాటు ఇంటి అద్దె అలవెన్సు కూడా ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు డాక్టర్ రెజా 78730 49059ను సంప్రదించాలని, లేదా mreza@gitam.edu or motaharreza90@gmail.comకు ఈ-మెయిల్ దరఖాస్తు చేయాలని సూచించారు. ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సాధించిన డాక్టర్ రెజాను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలువురు డైరెక్టర్లు, విభాగా ధిపతులు అభినందించి, నిర్దిత కాల వ్యవధిలోగా దీనిని విజయవంతంగా పూర్తిచేయమని ప్రోత్సహించినట్టు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు, శాస్త్ర సాంకేతిక రంగంలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో గీతం నిబద్ధతను తేటతెల్లం చేస్తోందన్నారు.

మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలును పొడిగించాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలును పొడిగించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టె బడ్జెట్‌లో మెట్రో రైలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిత్యం వేలాది మంది ప్రయాణం చేస్తున్న ఈ ప్రాంతానికి మెట్రో తప్పనిసరిగా కేటాయించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలు, కార్మికులకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య ఏరియా కార్యదర్శి నాగేశ్వరావు, పాండు రంగారెడ్డి, శాంత కుమార్, పెంటయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం రోడ్డెక్కిన రైతన్న

ఎండిపోతున్న పంటలు..
కాలువల ద్వారా నీరును అందించాలని అన్నదాతల వేడుకోలు

నవతెలంగాణ-చేగుంట





ఎండలు విపరీతంగా పెరిగాయి. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. వెరసి బోర్లల్లో, బావుల్లో నీటి ఎద్దడి మొదలైంది. దాంతో చేతికొచ్చిన పంటలన్నీ ఎండిపోతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించే వరి పంటలు ఎండిపోతుండడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.. నీటి కోసం రోడ్డెక్కుతున్నారు. కాల్వల ద్వారా నీళ్లు అందించి చెరువు, కుంటలు నింపి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలోనే మండలంలోని గజ్వేల్ వెళ్లే మార్గంలో కర్నాల్‌పల్లి, చిన్నశివనూర్ చౌరస్తా వద్ద రైతన్నలు మంగళవారం ఆందోళనకు దిగారు. కాలువల ద్వారా చెరువు, కుంటలు నింపి వరి పంటలు ఎండకుండా ఆదుకోవాలని రోడ్డుపైనే ధర్నా నిర్వహించారు. జై జవాన్, జై కిసాన్ అని నినాదాలు చేశారు. అదేవిధంగా కసాన్పల్లి, పోతన్‌పల్లి, సుమారు ఎనిమిది గ్రామాల రైతులు గజ్వేల్, చేగుంటకు వెళ్లే రోడ్డుపై నర్సంపల్లి గ్రామ శివారులో రెండ్రోజులుగా ధర్నాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. కాలువల ద్వారా నీళ్లను అందించి వరి పంటలు ఎండకుండా కాపాడాలని కోరుతునాన్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి.. ఆరుగాలం కంటికి రెప్పాలే కాపాడుకున్న పంట చేతికొచ్చిన సమయంలో ఎండిపోతున్నదని కన్నీటి పర్యంతమయ్యారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నీటిని వదలాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా చిన్నశివనూర్, కర్నాల్ పల్లి రోడ్డుపై రైతులు ధర్నా నిర్వహించడంతో చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి.. రైతులకు సర్ది చెప్పి ధర్నాను విరమింప చేశారు.

పంట పొలాల్లో పగుళ్లు..

అన్నదాతకు తప్పని కన్నీటి గాథ



- నీరు లేక ఎండిపోతున్న వరిచేన్లు
- నీటిని వదిలి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

నవతెలంగాణ-సిద్దిపేట, గజ్వేల్,చేర్యాల,శివ్వంపేట, జోగిపేట



వరి పంట కొంత మేర చేతకొచ్చింది. చాలా చోట్ల పొట్ట దశలో ఉన్నది. ఇంకా కొన్ని రోజులు మాత్రం నీటిని అందిస్తే కోతకు వచ్చే సమయమిది. కానీ ఒక్కసారిగా పెరిగిన ఎండ లు.. భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్ల నుంచి నీటి చుక్క రావట్లేదు. బావులు మొత్తం ఎండిపోయాయి. దాంతో నీరు లేక పంట చేన్లన్నీ మాడు మొఖం పడుతున్నాయి. ఆరు గాలం పండించి కంటికి రెప్పాలే కాపాడుకున్న పంట మొత్తం కండ్ల ముందే ఎండిపోయి వాడిపోతుండడంతో రైత న్న గుండె తరుక్కుపోతుంది. పొట్ట దశలో ఓ గర్భిణీ వోలే కనిపిస్తున్న పంటకు గుక్కెడు మంచినీళ్లు అందిచ్చే పరిస్థితి లేకపోవడంతో అన్నదాత ఆవేదన ఆక్రోదనవు తున్నది. ఇప్ప టికే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వేల ఎకరా ల్లో పంట ఎండిపోయింది. ప్రభుత్వం స్పందించి.. కాలువల ద్వారా నీటిని వదిలి పంటను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

సిద్దిపేట జిల్లాలో సుమారు 3వేల ఎకరాల్లోఎండిన పంట

సిద్దిపేట జిల్లాలో 3.50 లక్షలు ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారు. ఒక ఎకరాకు సుమారుగా రూ.50 వేల వరకు ఖర్చు చేశారు. విత్తనాలు, ఎరువులు, కూలీలు, దున్నకాల కోసం ఖర్చు అవుతూనే ఉన్నది. అయితే పంట సరిగ్గా చేతికొచ్చే సమయంలో నీరందకపోవడంతో జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సుమా రుగా 30వేల ఎకరాల వరకు ఎండిపోయిందని సమాచారం. కానీ జిల్లావ్యవసాయ శాఖ అధికారులు మాత్రం 12,000 ఎకరాల వరకు వరిపంట ఎండిపోయిందని చెబుతున్నారు.

'నేను సాగు చేసిందే రెండు ఎకరాల వరి పొలం. అది కూడా నీరు లేక ఎండిపోయింది. బోరు ఉన్నప్పటికీ భూగర్భంలో నీరు రావటం లేదు' అని గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామానికి చెందిన రైతు గొల్ల కనకయ్య ఆవేదన చెందారు. పంట సాగుకు తెచ్చిన అప్పు రూ.42 వేల పైగా ఉందని వాపోయారు. పంట ఎండిపోవడం వల్ల అప్పులు ఎలా చెల్లించాలో తెలియటం లేదన్నారు. తమ గ్రామానికి కిలోమీటర్ల దూరంలోనే మల్లన్న సాగర్ జలాశయం ఉందని.. కానీ దానికి సరిపోను కాలువలు గ్రామంలో లేవన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో కాలువలు ఉన్నాయని కొలు గూరు గ్రామంలో ఒకవైపు మాత్రమే కాలువలు ఉన్నాయన్నారు. వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని పెడదామంటే ఒక్క ట్యాంకర్ కు రూ.5 వేలు.. దీంతో ట్యాంకర్‌తో రెండు ఎకరాలకు రోజు విడిచి రోజు అయితే రూ.50 వేలకు పైగా ఖర్చు అవుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

కాగా కొలుగూరులో మొత్తం 500ఎకరాల వరకు సాగు భూమి ఉంది. ప్రస్తుతం రబీ సీజన్లో వరితో పాటు కూరగాయల పంటలు, స్వీట్‌కార్న్ మొక్కజొన్న, కర్బూజా తదితర వాటిని సాగు చేస్తున్నారు. ఎండలు వాతావరణం వేడెక్కడం వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అను గుణంగా నీటిని అందించాలంటే బోర్లలో నీరు లేకుండా పోయింది. ట్యాంకర్ల ద్వారా అయితే చిల్లిగవ్వలేదని చెప్పుకొచ్చారు.

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని అల్లీపూర్, లింగోజీగూడ, పిల్లుట్ల, చిన్నగొట్టిముక్కుల, గోమారం, బిజిలిపూర్ తదితర గ్రామాలలో యాసంగి సాగు చేసిన వరి పంటలు ఎండిపోతున్నాయి. వ్యవసాయ బోర్లలో నీటి మట్టం తగ్గిపోయి పంటలు ఎండిపోతు న్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు సాగుచేసిన పంటలకు పెట్టుబడి పెట్టి ఎండిపోతున్నాయని ప్రభుత్వమే తమను అన్నిరకాలుగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

అందోల్ మండల పరిధిలోని అల్మాయి పేట గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మయ్య 4 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నాడు. అయితే సుమారుగా రెండు లక్షల వరకు పెట్టుబడిగా ఖర్చు చేసినట్టు ఆ రైతు చెబుతున్నాడు. కాగా ఎండలు విపరీతంగా కొట్టడంతో పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సింగూరు జలాలు రాకపోవడం, బోర్లు సరిగా నడవకపోవడం, పగలు కరెంటు కోతలు ఎక్కువగా ఉండడంతో నీటి ఎద్దడి ఏర్పడిందని వాపోతున్నాడు. తనకు సొంతంగా ఒక ఎకరా, మిగిలిన మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నట్టు చెప్పుకొచ్చాడు. పంట పూర్తిగా హిందూ దశకు చేరడంతో ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

పంట రక్షణకు ప్రయత్నాలు

మండలంలో వేసవి ఎండలకు అక్కడక్కడ బోర్లలో నీరు తగ్గిపోయింది. మండలంలో 14 వేల 800 ఎకరాల్లో వరిసాగు చేశారు. పంటల రక్షణ కోసం రైతులు ప్రయత్నాలు చేస్తున్నాం.


– నాగరాజు, గజ్వేల్ ఏఓ

చేర్యాలలో 350 ఎకరాల్లో పంట ఎండిపోయింది

చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో 21 వేల ఎక రాల్లో రైతులు వరి పంట వేశారు. 350 ఎకరాల్లో నీళ్ల లేక ఎండిపోయింది.

– స్వామి, మండల వ్యవసాయశాఖ అధికారి

రైతులు కొన్ని జాగ్రత్తలు పాటించాలి



శివ్వంపేట మండల వ్యాప్తంగా సుమారు 17,750 ఎకరాలలో రైతులు వరి పంట సాగు ఈ యాసంగి సీజన్‌లో చేశారని వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట చిరు పొట్ట దశ నుంచి గింజ గట్టి పడే దశలో ఉంది. ప్రస్తుత వాతావరణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి యాజమాన్య పద్ధతులపై వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.కాగా వరి పంట కీలక దశలో ఉన్న ఈ సమయంలో నీటి ఎద్దడి ఏర్పడితే పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో రైతులకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించాం. చిరు పొట్ట దశ నుంచి గింజ గట్టి పడే దశ వరకు 3 నుంచి 5 సెం.మీ. వరకు నీటిని పెట్టాలి. తమ బోరు బావిలో నీటి లభ్యత అనుగుణంగా మాత్రమే పంటలకు నీటి పెట్టాల్సి ఉంటుంది. నీరు వృథా కాకుండా గట్లను సరీ చేసుకోవాలి. తడి ఆరకుండా నెల పగుళ్లు రాకుండా అడప, దడప నీటి తడులను అందించాలి. అతి కీలకమైన పూత, గింజ గట్టి పడే దశలో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్త వహించాలి.


– లావణ్య, మండల వ్యవసాయాధికారి

అందోల్‌లో 39 ఎకరాల్లో పంట ఎండిపోయింది

అందోల్ మండలంలో మొత్తం 14,923 ఎకరాలలో వరి పంట సాగు చేశారు. ఇప్పటివరకు 39 ఎకరాల వరి పంట ఎండిపోయింది. ఈసారి భూగర్భ జలాలు తగ్గుతాయని, సింగూరు సాగు నీరు కూడా ఉండదని రైతులకు అవగాహన కూడా చేశాం. బోరు బావుల్లో నీటి ఎద్దడితో అక్కడక్కడా పంటలు ఎండు ముఖం పట్టాయి.

– శ్రీహరి, ఏవో

చేతికొచ్చిన పంట ఎండిపోయింది



చేతికొచ్చిన వరి పంట నీళ్ల లేక ఎండిపోయింది. రెండున్నర ఎకరాల్లో యాసంగి వరి పంట వేశా. ఈ పంట కు రూ.80 వేలు పెట్టుబడి పెట్టిన. భూగర్భజలాలు అడు గంటి నీళ్ల లేక ఎండిపోవడంతో పశువులు, మేకలకు వదిలిపెట్టాను. గత 30 ఏండ్ల నుంచి ఈ పరిస్థితి చూడలేదు. ప్రభుత్వం అన్ని విధాలుగా తమను ఆదుకోవాలి.

– రైతు పిల్లి పౌల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సంగారెడ్డి
బుధవారం | 19 మార్చి 2025 | www.navatelangana.com

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-చౌటకూర్

మండల పరిధిలోని శివంపేట జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమకు కేటాయించిన సబ్జెక్టులను తోటి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చక్కగా బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా సౌమ్య, జిల్లా కలెక్టర్‌గా పవిత్ర, జిల్లా విద్యాధికారిగా మధుకర్, ఎంఈఓగా కిరణ్‌లు తమకు కేటాయించిన బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు. వీరితో పాటు పదవ తరగతి విద్యార్థులు కూడా ఉపాధ్యాయులుగా మారి ఉపాధ్యాయ వృత్తిపట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వేదశ్రీ, ఉపాధ్యాయులు పర్యవేక్షించి ఉపాధ్యాయులైన విద్యార్థులకు అభినందించారు.

అంబేద్కర్ విగ్రహం చుట్టూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

నవతెలంగాణ-జహీరాబాద్



అంబేద్కర్ విగ్రహం చుట్టూ పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి బాలరాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మార్చి 31 వరకు విగ్రహం చుట్టూ టైల్స్, వాటర్ ఫౌంటెన్, గ్రిల్స్ ఏర్పాటు చేసి జయంతి రోజు వరకు పూర్తిస్థాయిలో పూలతో అలంకరించాలని కోరారు. గత సంవత్సరం పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేస్తామని చెప్పి అర్థాంతరంగా ముగించారు. ఈసారి ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనులు చేపట్టాలని కోరారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్ణం రవికుమార్, కోశాధికారి కొనింటి నర్సింలు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- సదాశివపేట



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బంగ్లాభారతి మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పరీక్ష రాయటానికి వస్తున్నారని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. విద్యార్థులు చలివేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్ పి మురళికృష్ణ, శకుంతల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపాధి పనిలో ప్రాధాన్యత కల్పించాలి

నవతెలంగాణ-వట్పల్లి



మండలంలో ఆయా గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి పనులలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని సంగారెడ్డి జిల్లా సంఘం ఉపాధ్యక్షులు సుభాష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం దివ్యాంగులతో కలిసి ఆయన ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులలో నర్సరీ కేంద్రాలలో పనులు చేసుకునేందుకు దివ్యాంగులకు అవకాశం కల్పించాలని కోరారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగులకు మొదట మంజూరి చేయాలన్నారు ప్రతినెల నూతన వికలాంగులకు పింఛన్ మంజూరు చేయాలన్నారు అంత్యోదయ, రేషన్ కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వట్పల్లి మండల దివ్యాంగుల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బసవరాజు, అఖిల్, హసన్, హబీబ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

- సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి

నవతెలంగాణ-సదాశివపేట



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి అన్నారు. మండల పరిధి వెంకటాపూర్ గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణ పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, మండల ఉపాధ్యక్షుడు దస్తూరి విట్టల్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దుర్గం బోయిని కృష్ణ, మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, గ్రామ అధ్యక్షుడు అశోక్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి రూ. 25 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడమే తమ లక్ష్యమని నామ సుభద్రమ్మ ట్రస్ట్ నిర్వాహకులు, మాజీ కౌన్సిలర్ నామరవి కిరణ్ అన్నారు. పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో మారుతికి సంబంధించిన కార్పెంటర్ దుకాణం పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. దుకాణంలో ఉన్న మొత్తం సామాగ్రితో పాటు ద్విచక్ర వాహనం కూడా కాలిపోయి బూడిద అయ్యింది. బ్రతుకుతెరువు కోల్పోయి దీనావస్థలో ఉన్న మారుతికి అండగా నిలబడి సహాయం అందించాలనే సదుద్దేశంతో నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు నామరవి కిరణ్ తాను చదువుకున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం పదవ తరగతి పూర్వ విద్యార్థులకు (1999) సామాజిక మాధ్యమాల ద్వారా ఈ విషయాన్ని తెలిపారు. నామ రవికిరణ్‌తో పాటు వారి మిత్రులు ఈ విషయంపై తక్షణమే స్పందించి బాధితుడు మారుతికి రూ.25 వేల విలువైన వడ్రంగి పరికరాలను మంగళవారం అందజేశారు. మారుతి మాట్లాడుతూ కష్టకాలంలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న తనను ఆదుకున్నందుకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ (1999)పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అల్లాడి వేణుగోపాల్, గొల్ల ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.

చదువుతోనే సంస్కారం

నవతెలంగాణ-సదాశివపేట



విద్యార్థులకు చదువుతోనే సంస్కారం ఏర్పడుతుందని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక బసవసేవసదన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ జరగనున్న పరీక్షలలో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలను తాము మరువలేమని, తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తెచ్చి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతామని ధీమా వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-రాయికోడ్



మండల పరిధిలోని పంపాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు స్థానిక ఎంఈఓ అంజయ్య, రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పరీక్ష ప్యాడ్, కంబాక్స్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంగీత, ఉపాధ్యాయులు సౌజన్య, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అగిపోయిన వంతెన నిర్మాణం పనులు

- పట్టించుకోని అధికారులు, పాలకులు

నవతెలంగాణ-మనూర్: నాగల్గిద్దా మండలం మోర్గి వద్ద నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులు ఆగిపోయి సంవత్సరాలు గడుస్తున్నాయి. నారాయణఖేడ్ నుంచి మోర్గి మీదుగా బీదర్ వెళ్లే రోడ్డు బిటి వేశారు. సంబంధిత గుత్తేదారు వంతెన పనులు పిల్లర్ల వరకు చేసి వదిలివేశారు. వానలు పడితే బురదమయమై ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కానీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. గత మూడు సంవత్సరాలు నుంచి పనులు చేయడం లేదని, భారీ వర్షాలు పడితే నీటి ప్రవాహం పెరుగుతుందని, వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు చర్యలు తీసుకొని వేసవి కాలంలో వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-న్యాల్‌కల్: రేజింతల్ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు నర్సింగ్ రావు కులకర్ణి పరీక్షల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మారుతి రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు యువకులు గ్రామస్తులు తోడ్పాటు అందించాలన్నారు. ఇలాంటి అనేక సేవ దృక్పథాన్ని అందరూ అలవర్చుకోవాలన్నారు. వార్షిక పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత నర్సింగ్ రావు, హెచ్ఎం గురునాథ్, చైర్మన్ రామేశ్వరి, మాజీ ఎంపిటిసి మల్లిక శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, జై సింగ్, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాంకు లింకేజ్ లేకుండా సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

- రాజీవ్ యువ వికాసం పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-సంగారెడ్డి



రాజకీయ నాయకుల జోక్యం లేకుండా కార్పొరేషన్ల అధికారుల ద్వారానే రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. మంగళవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరెట్ ఏఓ పరమేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సబ్సిడీ రుణాల ఇచ్చేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపికను ఎమ్మెల్యేలు చేస్తారని ముఖ్యమంత్రి చెప్పడం సరైనది కాదని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీలకు ఇచ్చే సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక ఎమ్మెల్యేల ద్వారా చేయాలనే నిర్ణయం ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. గత ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిలో దళిత బంధు పథకం అమలు చేశారన్నారు. నిజమైన లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతారని, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకు లింకేజ్ పెట్టడంతో లబ్ధిదారులు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తుందన్నారు బ్యాంక్ లింకేజ్ లేకుండా పది లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి దాసు, జిల్లా నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



పెండింగ్ లో ఉన్న రూ.8,200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యాలయం లో ఎస్ఎఫ్ఐ 7వ జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు రూ.8,200 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు, తాము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపటారన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపైన స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్‌ను స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాన్నారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాజేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు, అర్జున్,రవి, శేఖర్, నవీన్, కుమార్,రాజురెడ్డి, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన సుధాకర్‌కు పరామర్శ

- ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ మేడి

నవతెలంగాణ-జహీరాబాద్



సుధాకర్ రోడ్డు ప్రమాదానికి గురి కావడం బాధాకరమైన విషయమని ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ మేడి అన్నారు. మంగళవారం ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్ మేడి జహీరాబాద్ పట్టణంలో బాధితుడిని పరామర్శించారు. అరుంధతి సంఘం నాయకులు వరాలు , స్వామి దాస్, జయరాజ్, సుధాకర్లు కూడా బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జహీరాబాద్ డివిజన్ నూతన కమిటీ నిర్వహించిన కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో ఏ కార్యక్రమం నిర్వహించినా అందరూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ రాహుల్, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్, సబ్ ఇంజనీర్ సెక్రటరీ మొగులప్ప, ఆర్టిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సబ్ ఇంజనీర్ అడిషనల్ సెక్రటరీ రాములు, జేఏఓ ట్రెజరర్ కిరణ్, ఏఎల్ఎం ఉపాధ్యక్షులు సంగమేష్, ఎల్ఎం మాజీ అధ్యక్షులు, ఏఎల్ఎంలు జేఎల్ఎంలు ఆర్టిజన్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి మెటీరియల్‌ను తాజా మాజీ వార్డు సభ్యుడు మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నరహరి అందజేశారు ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి గ్రామానికి, మండలానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. గత 13 సంవత్సరాలుగా తన వంతు సహాయంగా విద్యార్థులకు ఈ పరీక్షా మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం తాను ఎప్పటికీ అండగా ఉంటానని పేర్కొన్నారు కార్యక్రమంలో ఎంపిడిఓ ఉమాదేవి, వీరభద్ర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, మాజీ ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి, నాయకులు జయశంకర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పవళినా రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.

అనంతసాగర్ పాఠశాలలో వీడ్కోలు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఐదవ తరగతి విద్యార్థులకు నాలుగవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం, స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా మాహిన్, మండల విద్యాధికారిగా గోరి బి, జిల్లా కలెక్టర్‌గా నిహారిక, ప్రధానోపాధ్యాయురాలుగా అక్షిత, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలుగా పావని, ఉపాధ్యాయులుగా హర్షిని, మల్లేశ్వరి, స్వాతి, లోకేష్‌లు వ్యవహరించారు. వివిధ పాత్రలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, కాశీనాథ్ యాదవ్, దుర్గం పండరి, గంగా మోహన్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షల కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-న్యాల్ కల్





మార్చ్ 21 తేదీ నుండి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలకు పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశామని చెప్పారు . మండల వ్యాప్తంగా 416 గురు విద్యార్థులు విద్యార్థినిలు పరీక్షలు రాయనున్నారు . మెటల్ కుంట, న్యాల్ కల్, హద్నూర్, వార్షిక పరీక్షల కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాటు చేశారు . విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షలో విద్యుత్, త్రాగునీరు, ఫర్నిచర్, వైద్య సౌకర్యం, పకడ్బందీ తగు ఏర్పాట్లు చేశామని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలియజేశారు . పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరా నిఘాలో పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలో మంగళవారం ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ముస్లిం సోదరుల కోరిక మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రూ.30 లక్షల పత్రేత్యక అభివృద్ధి నిధులను మంజూరు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఉమా, ఏఈ, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు చోటు మియా, షాజీ, ఎండి లతీఫ్, లైక్,హాజీ, సాబీర్, అలీమ్, రహమద్, కబీర్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవల లయన్స్ క్లబ్ లక్ష్యం

నవతెలంగాణ-వట్‌పల్లి



సామాజిక సేవలు చేపట్టడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందని జిల్లా కోఆర్డినేటర్ పెద్దన్న తెలిపారు . మండల పరిధిలోని ఖాదిరాబాద్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొహినోద్దీన్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన పాఠశాలలో పుస్తకాలు పెన్నులతో పాటు పరీక్ష ప్యాడ్లను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పేద కుటుంబాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తుంటారని వారి అవసరాలను గుర్తించి సామాజిక సేవలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి, లయన్స్ క్లబ్ సెక్రటరీ కిషన్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారమేఉద్యోగ నియామకాలు జరగాలి

- అబ్రహం మాదిగ

నవతెలంగాణ-జహీరాబాద్



ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు జరగాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అబ్రహం మాదిగ అన్నారు. కోహీర్ మండల అధ్యక్షులు బి.రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట 7వ రోజ దీక్ష కార్యక్రమాన్ని చేపటారు. ఈ దీక్షను మ్యాతరి ప్రసాద్ కుమార్, బండి మోహన్‌లు దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీ రిజర్వుడు కేటగిరిలోని ఉద్యోగాలన్ని ఏక పక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు తగినన్యాయం చేసేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ముప్పై ఏళ్లుగా శాంతియుతంగా నడుస్తున్న పోరాటం ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ప్రస్తుతం ఈ పోరాటం విజయానికి చేరువైందన్నారు. మందకృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లేదన్నారు. ఈ కార్యక్రమలో రాయికోటి నర్సింములు, కర్నె రాజు, దయానంద్, పవన్ కుమార్, మద్రి రాజు, ధనరాజ్, రాజు, ప్రేమరాజ్, సుకుమార్, కిట్టు, శ్రీనివాస్, సురేష్, పక్షిరాజు మాదిగలు పాల్గొన్నారు.

వరి పంటలో జింకు అవశ్యకతపై అవగాహన

నవతెలంగాణ-వట్‌పల్లి



వరి పంట పొలంలో జింకును తప్పనిసరిగా వినియోగించాలని రాయికోడ్ ఏడిఏ సత్యనారాయణ రైతులకు సూచించారు. మండల పరిధిలోని బిజిలిపురం గ్రామంలో మంగళవారం వరి పొలాలను ఏవో శ్రీనివాసరెడ్డితో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జింకు వినియోగించడం వలన వరి నారు వేరులను కీటకాలు ఆశించకుండా వేరులు కుళ్ళిపోకుండా ఉండడంతోపాటు పైరు పచ్చగా ఉంటుందన్నారు. అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. యాసంగి సీజన్లో ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేట్ తప్పనిసరిగా దుక్కులు దున్నేటప్పుడు వేయాలన్నారు. పంటలకు వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు పొటాషి కూడా వేయాలన్నారు. రైతులు ఏ పంటకు ఏ సీజన్లో ఏ రకమైన ఎరువులను వాడాలో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి వారు సూచించిన మందులు, ఎరువులను వేసినట్లయితే చీడపీడల నుంచి పంటలకు సస్యరక్షణ కలుగుతుందన్నారు. పంటలను ఆశించే వ్యాధులను నిరోధించే శక్తి జింకు సల్ఫేట్ పొటాషియంకే ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి మహేష్, రైతులు రమేష్, లక్ష్మణ్ తదితర రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాన్ని మార్చేది టెన్త్ క్లాస్

- జోగిపేట హైస్కూల్లో ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 2024- 25 పదవ తరగతి బ్యాచ్ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు ఏ. మాణయ్య మాట్లాడుతూ విద్యార్థుల జీవితాన్ని మార్చేది 10వ తరగతి అని, ఈ తరగతిలో మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మండల విద్యాధికారి కృష్ణ, హెచ్ఎం నరేష్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా క్రమశిక్షణను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని, చక్కటి జీవితం మీ భవిష్యత్తుకు ముడిపడి ఉందని తెలియజేశారు. ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ డాకూరి శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయికి వెళ్లే సమయం ఎంతో కీలకమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అందోల్ మండల అధ్యక్షులు నరోత్తం కుమార్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, మంజ్యా నాయక్ ,రాములు, హనుమంత్ రాజు , వ్యాయామ ఉపాధ్యాయులు విబి. శ్రీనివాస్, చంద్రశేఖర్, వెంకటేశం, రమేష్, రజనీకాంత్. అమృత, నిరీక్షణ, సరిత, సరిత కుమారి, మంజుల పాల్గొన్నారు.

ఆర్థిక పరిపుష్టి, మహిళ సాధికారికతకు కృషి

నవతెలంగాణ-జహీరాబాద్



మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వికాస్ సేవ సంస్థ కృషి చేస్తుందని సంస్థ డైరెక్టర్ శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం రెండో విడత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు వికాస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో 60 రోజులు శిక్షణను ఇచ్చెందుకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక శిక్షకుల ద్వారా ఒక కేంద్రంలో మిషన్లను పెట్టించి కోల్ ఇండియా కంపెనీ ఆర్థిక సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు పెద్దపీట వేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. జహీరాబాద్ మండలంలో మొదటి విడత రంజోల్, బస్వాపూర్, ధనసరి గ్రామాలకు చెందిన మహిళలకు శిక్షణ ఇచ్చి వారికి కుట్టు మిషన్లను కూడా పంపిణీ చేసిన విషయం తెలిసిందేనన్నారు. తమ సంస్థ యువతకు మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వారికి ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం న్యాల్కల్ మండలంలోని మిర్జాపూర్ ఎన్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్ డైరెక్టర్ శుక్లవర్ధన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వావలంభన కోసం వికాస్ సొసైటీ ఆధ్వర్యంలో చక్కటి కార్యక్రమన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహిళ శిక్షకులు, శిక్షణ పొందుతున్న మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం

నవతెలంగాణ-కొండాపూర్



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండల పరిధిలోని దొబకుంటలో నిర్మించిన అంతర్గత రోడ్లు సంవత్సరానికే దెబ్బతిన్నాయి. పలురోడ్లు కుంగిపోయి, కొన్నిరోడ్లు కంకరలేచి పోయి గుంతలమయమయ్యాయి. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా సీసీ రోడ్లు నిర్మిం చడంతో అతి తక్కు వ కాలానికే రోడ్లు దెబ్బతిన్నాయి. గతంలో తెరాస హయాంలో వేసిన రోడ్లు 10సంవత్సరాలైనా చెక్కు చెదరలేదు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సీసీ రోడ్లు ఒక సంవత్సరానికి దెబ్బతినటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బందిలేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

నవతెలంగాణ-జిన్నారం



విద్యార్థులు చదువులు ఉత్తమ ఫలితాలు సాధించాలని వావిలాల జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ విద్యార్థులకు సూచించారు. జిన్నారం మండల పరిధిలోని వావిలాల గ్రామంలో గల జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుల్లో చక్కగా పట్టు సాధిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజారావు ఋషి, రాజిరెడ్డి పవనరాజు, జయ, మాధవి, పెంటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంగళవారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని శ్రీ రాదే శ్యామ్ ఫంక్షన్ హాల్లో తహసీల్దార్ మన్నన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఎస్ కొండాపూర్, మడూర్, శంకరంపేట, జంగారాయి, దరిపల్లి, అంబాజీపేట, ఖాజాపూర్ తదితర గ్రామాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, శంకరంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, సుధాకర్, శివకుమార్, చిరంజీవి, బిక్షపతి, రాజశేఖర్, గోపాల్ నాయక్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన రైతు శ్రీధర్‌రెడ్డి వరి పొలాన్ని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంలో రెక్కల పురుగు ఆశించినట్టు గుర్తించి నివారణకు ప్రొఫై నోఫాస్ మందును సైపెం మెత్రిన్‌తో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే నీరు కూడా అధిక మోతాదులో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

అంగన్వాడీలకు గ్రాట్యూటీ, పర్మినెంట్‌లను అమలు చేయాలి

- సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తూ కొత్త జీఓను జారీ చేయాలి
- అంగన్వాడీల 48 గంటల ధర్నా విజయవంతం





నవతెలంగాణ-మెదక్‌టౌన్

అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల ప్రకారం రూ.18000.. కనీస వేతనం పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, మంత్రి సీతక్క ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తూ కొత్త జీఓను వెంటనే విడుదల చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని, గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 48 గంటల ధర్నా విజయవంతం అయింది. ధర్నాలో రెండోరోజైన మంగళశారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. అంతకుముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ర్యాలీగా వెళ్ళి కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించారు. అధికారులు బయటికి వస్తేనే మెమోరాండం ఇస్తామని అక్కడే కూర్చున్నారు. ఈ క్రమంలో ఏఓ బయటికి వచ్చి అంగన్వాడీల వినతిపత్రం తీసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. మల్లేశంలు మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో, గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో, చిన్న పిల్లలకు విద్య నేర్పడం లాంటి అనేక పనులను చేపడుతున్న అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదన్నారు. అంగన్వాడీలకు ప్రతినెలా 1వ తేదీన వేతనాలు చెల్లించడం లేదన్నారు. మినీ నుండి మెయిన్ అయినా 4వేల మంది అంగన్వాడి టీచర్లకు 10 నెలల బకాయి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని మండిపడ్డారు. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలన్నారు. మంత్రి సీతక్క ఇచ్చిన హామీ ప్రకారం టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయల పెన్షన్ వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ, కొత్త జీఓను వెంటనే జారీ చేయాలన్నారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సమానంగా, ఒక పూట బడి.. మే నెల అంతా ఇద్దరికీ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ యాప్ లన్నింటిని రద్దుచేసి, ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. రిజర్వేషన్లతో సంబంధం లేకుండా ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. 24 రోజుల సమ్మె కాలపు ఒప్పందపు వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. 2017 నుండి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్చార్జ్ అలవెన్స్ బకాయిలు మొత్తం వెంటనే అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడిలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నిటిని అమలు చేయాలన్నారు. అంగన్వాడీలకు వేసిన బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, అంగన్వాడీలకు సంబంధం లేని పనులను చేయించకూడదన్నారు. మొబైల్ అంగన్వాడి సెంటర్ ను రద్దుచేసి, ఐసిడిఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. ఐసిడిఎస్ నుండి నిర్వీర్యం చేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ప్రైవేటీకరణ కుట్రలను ఆపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని అమలు చేసే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. రెండో పిఆర్సి ఫైనల్ చేసేటప్పుడు పే స్కేల్, కనీస వేతనం, 5 శాతం ఐఆర్‌ను వెంటనే వర్తింపజేయాలన్నారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పిల్లలకు రూ.1.15 పైసలు నుండి రూ.5కు, గర్భిణీ, బాలింతలకు 2.40 పైసల నుండి రూ.10కు పెంచాలన్నారు. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలన్నారు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, టౌన్ నాయకులు సంతోష్, యూనియన్ నాయకురాలు రాజ్యలక్ష్మి, విజయ, మంగ, స్వరూప, స్వప్న, యశోద, సిద్ధలక్ష్మి, సావిత్రి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం ఒకటో వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం పనులు ఎన్ఆర్ఈజీఎస్ మంజూరైన రూ.5 లక్షల నిధుల ద్వారా చేపట్టారు. మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, నాయకులు చౌదరి శ్రీనివాస్, ముజ జంబిల్ , పుర్ర ఆగం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని సునీత రెడ్డి నివాసంలో నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్ నగర్ గ్రామానికి చెందిన లకావత్ శారధికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే సునీత రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామ గౌడ్, మధుకర్ రెడ్డి, రాములు, శంకర్, అంబర్ సింగ్, విట్టల్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను నిలిపివేయాలి

- డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ ఆవాస్తికి వినతి



నవతెలంగాణ-నర్సాపూర్/గుమ్మడిదల

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారా నగర్ గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను నిలిపివేయాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ కోరారు. ఈ మేరకు ఢిల్లీలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుతో కలిసి డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ సుశీల్ కుమార్ ఆవాస్తికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డిలు ఉన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన దండు చంద్రవ్వ (60) మంగళవారం మధ్యాహ్నం గడిం చెరువులో దూకి ఆత్మహత్య యత్నంకు పాల్పడింది. కట్టమీదనుంచి పోయే వ్యక్తులు చూసి ఆమెను కాపాడారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందివ్వడంతో వెంటనే అంబులెన్స్‌లో సిద్దిపేట జిల్లా దుబ్బాక ఆసుపత్రికి తరలించడం జరిగిందనీ స్థానికులు తెలిపారు. కొన్ని నెలల క్రితం కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేదని, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యయత్నంకు పాల్పడి ఉండొచ్చని గ్రామస్తులు తెలిపారు.

ప్రతి విద్యార్థి చదువులో రాణించాలి

- మండల విద్యాధికారి నీరజ



నవతెలంగాణ-చేగుంట

ప్రతి విద్యార్థి చదువుతో పాటు సంస్కారం పెంపొందించుకోవాలి, చదువులో రాణించాలని మండల విద్యాధికారి నీరజ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ, హర్యాని డాన్స్, మ్యాథ్స్, సైన్స్ సర్కిల్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని, చదువులో మంచిగా రాణించినప్పుడే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు వస్తాయని, చెడు మార్గాలకు వెళ్లకుండా మంచి మార్గంలో ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘుపతి, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, రాధా, రమా, రమాదేవి, చల్లా లక్ష్మణ్, భవాని, మనోహర్ రావు, రేఖ, వెంకటేష్, శారదా, సురేందర్ సరస్వతి, ఉమా,శ్రీవాణి, ఉమామహేశ్వరి, సిఆర్పి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో గాయపడ్డ మహిళ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన శనగపల్లి ఎల్లవ్వ కోతుల దాడిలో గాయపడ్డట్లు తెలిపారు. గ్రామంలో నీ కిరాణా షాప్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మధ్యలో కోతులు వెంబడించడంతో కిందపడి గాయాలపాలు అయినట్లు తెలిపారు. గత సంవత్సర క్రితం గ్రామానికి చెందిన పంజా మహేందర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోతులను ఊరు నుంచి పూర్తిగా పట్టించి ఇవ్వడం జరిగిందని మళ్లీ తిరిగి కోతులు గ్రామానికి చేరడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కోతుల భారీ నుంచి గ్రామస్తులను రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన ధర్మాజీపేట రాజిరెడ్డి(55) మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆయనకు భార్య ఒక కూతురు కొడుకు ఉన్నట్లు తెలిపారు. ఆయన మరణ వార్త వినడంతో గ్రామస్తులు అంత శోకసముద్రంలో మునిగారు. అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందడంతో గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-నిజాంపేట

యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన గరుగుల రాజు లలిత దంపతుల కుమారుడు గరుగుల భాను (17) పదో తరగతి పూర్తయిన తర్వాత గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం తన తల్లిదండ్రులు ఊరికి వెళ్లిన సమయంలో ఉరి వేసుకున్నాడు. ఇంటి ప్రక్కన యువకుడు బయటకు వెళ్లడానికి బాను అని పిలువగా సమాధానం రాకపోవడంతో ఇంటిలోకి తొంగి చూసేసరికి తాడుకు వేలాడుతూ కనిపించాడు. వెంటనే తలుపులు పగులగొట్టడు. 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో దుబ్బాక లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోని మృతి చెందినట్లు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

దుండగులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీఎస్పీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిల్లా ఇన్చార్జి కూతాడి నర్సింలు ఉన్నారు. మంగళవారం ఆయన నర్సాపూర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు నేడు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నాని అన్నారు. అటువంటి మహనీయుని విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు. లేకుంటే బిఎస్పి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

వరి పైరు తడి ఆరిపోకుండా చూసుకోవాలి

- వ్యవసాయ అధికారిని ఝాన్సీ

నవతెలంగాణ-వెల్దుర్తి

యాసంగి సీజన్లో వేసిన వరి పంటలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎండిపోయే ప్రమాదం ఉందని అందుకు రైతులు వరి పైరు తడి ఆరిపోకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ఝాన్సీ అన్నారు. మండల కేంద్రంలో వరి పొలాలను మంగ ళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎండిపోయి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని అందుకు మీరందరూ వరి పైరు తడి ఆరిపోకుండా నీళ్లు పారపెట్టాలని సూచించారు. నీళ్లు లేకుండా ఉంటే ఎలుకలు మిడతలు వరిని పాడు చేసే ప్రమాదం ఉంటుందన్నారు. అందుకు మీకు దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్నారు. రైతులు నీటి ఎద్దడి ఉన్న పొలాల్లో ప్రత్యామ్నాయ తడులు ఇచ్చుకుంటూ వరిని కాపాడుకోవాలని సూచించారు. ఏఈవోలు మజీద్ అలీ, రేవతి, వందన, ఉత్తం, రైతులు పాల్గొన్నారు.



ఇండియా టుడే సర్వేలో టాప్ 10లో ఎంఈఓ చోటు



నవతెలంగాణ-మనోహరాబాద్

తూప్రాన్ మండలంలో జెడ్పీహెచ్ఎస్ (బాలుర)లోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, తూప్రాన్ మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పార్వతి సత్యనారాయణకు ఇండియా టుడే నిర్వహించిన అత్యుత్తమ టాప్ 10 ప్రభావశీలుల మార్గదర్శక వ్యక్తుల్లో చోటు లభించింది. తూప్రాన్ ఎంఈఓ పర్వతీ సత్యనా రాయణ పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిర్వహిస్తూ, దూరదృష్టి కలిగిన విద్యాసంస్కర్తగా, ఆదర్శవంతమైన విద్యావేత్తగా, ఒక ఉపాధ్యాయ సంఘానికి రాష్ట్రస్థాయి నేత గా, ఉపాధ్యాయ జేఏసీ, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ-ఉపా ధ్యాయ జేఏసీ రాష్ట్రస్థాయి నేతగా, అన్నింటి కంటే ప్రాము ఖ్యంగా అనునిత్యం ఒక విప్లవాత్మకమైన మార్పును కోరే ఉపాధ్యాయునిగా, తన చుట్టూ ఉన్న ఉపాధ్యాయులను అనునిత్యం స్ఫూర్తిని నింపుతూ, అనేకమంది విద్యార్థులకు తోటి ఉపాధ్యాయులకు మార్గద ర్శిగా, ఆదర్శప్రాయంగా ఉం టూనే, అనునిత్యం ఈ సమాజం పట్ల అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ పర్వతి సత్యనారాయణ కృషిని గుర్తించి, ప్రశంసించిన భారతదేశపు ప్రముఖ మ్యాగజిన్ ఇండియా టుడే అని తెలిపారు. ఇండియా టుడే ఫోర్ట్ నైట్ మ్యాగజైన్ ప్రచురించిన మార్చి ఎడిషన్ టాప్ 10 మైండ్స్ ఆఫ్ 2025 లో చోటు సంపాదించడం పట్ల ఎంఈఓ పర్వతి సత్యనారాయణను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, సహజర ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యార్థులు, అభిమానులు , కుటుంబ సభ్యులు శు భాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

పిల్లుట్ల పాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు సంబరాలు



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పిల్లుట్ల జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సంబరాలను ఎచ్ఎం యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒకే డ్రెస్ కోడ్‌తో హాజరైన పదో తరగతి విద్యార్థులు ఆటపాటలతో ఉర్రుతలూగించారు. మిగతా తరగతుల విద్యార్థులంతా కలిసి "గోదారి గట్టు మీద రామ సిలకవే.. రాను నేరాను, ఎర్ర ఎర్ర రూమలు చుట్టి ఏడీకి పోతున్నవే పిల్ల "అనే డీజే పాటలకు డాన్సులు చేస్తూ సందడి చేశారు."చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి " పాటకు గ్రామీణ వాతావరణాన్ని తలదన్నే విదంగా విద్యార్థులు నృత్యం చేశారు. శివశత్తుల ఆటలు, దేవతల పూనకాలు, పల్లె పాటలతో విద్యార్థులంతా కలిసి సందడి చేశారు. విద్యార్థులు కలిసి విందు భోజనాలు చేశారు. చివరగా "ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము.."అనే పాటకు ఉపాధ్యాయులు, విద్యార్థులంతా దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఎచ్ఎం యాదగిరి, ఉపాధ్యాయులు సురేష్ రెడ్డి, జేత్యా భాస్కర్, దివ్య స్వప్న, నాగేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా వడ్ల నరేందర్ చారి, కార్యదర్శిగా వడ్ల మహేష్ చారి



నవతెలంగాణ-నర్సాపూర్

పట్టణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పట్టణ కమిటీ సమావేశం నర్సాపూర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి ఆధ్వర్యంలో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నరేందర్ చారి, ఉపాధ్యక్షులుగా కాళిదాసు చారి, వడ్ల ప్రవీణ్ చారి, ప్రధాన కార్యదర్శిగా వడ్ల మహేష్ చారి, సహాయ కార్యదర్శిగా వడ్ల అంజయ్య చారి, కోశాధికారిగా కమ్మరి సతీష్ చారి, ప్రచార కార్యదర్శిగా, సలహాదారులుగా రాల బండి సదానంద చారిలను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి నాయకులు భాస్కర్, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తునికిలో ఘనంగా అగ్నిగుండాలు, బోనాలు

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- ఆకట్టుకున్న అగ్నిగుండాలు బోనాలు



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఆలయం వద్ద అగ్నిగుండాలు తొక్కుడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన అభిషేకాలు చేసి అమ్మవారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు అందంగా ముస్తాబు చేసిన బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు వాయిద్యాలతో శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తుల సౌకర్యార్థం ఈఓ రంగా రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రంగా రావు, ఆలయ మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, యువకులు భారీగా తరలివచ్చిన భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

300 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత

- రైస్‌ను తూప్రాన్ ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలింపు



నవతెలంగాణ-మనోహరాబాద్

అక్రమంగా పీడీఎస్ రైస్‌ను తరలిస్తున్న లారీని పట్టుకుని కేసు నమోదు చేశారు. బియ్యాన్ని తూప్రాన్ ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించి లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన సంఘటన మనోహరాబాద్ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కూచారం గ్రామ శివారులో గల పెట్రోల్ పంపు వద్ద అనుమాస్పదంగా ఒక వాహనం ఉన్నట్టు సమాచారం వచ్చిందని తెలిపారు. దాంతో పోలీసులు, విజిలెన్స్ శాఖ జాయింట్ దాడులు నిర్వహించగా లారీలో పీడీఎస్ బియ్యం ఉన్నట్టు గుర్తించినట్టు తెలిపారు. లారీ హైదరాబాద్ నుంచి మహారాష్ట్ర వెలుతున్నట్టు తెలిపారు. లారీలో సుమారు 300 క్వింటాల్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్టు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. మనోహరాబాద్ ఆర్ఐ దీక్షిత్ పిర్యాదు మేరకు మహారాష్ట్రకు చెందిన లారీ డ్రైవర్ షేక్ మోహిత్, లారీ ఓనర్‌పై, అలాగే పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ఓనర్‌పై కూడా కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని భద్రపరిచేందకు తూప్రాన్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్టు తెలిపారు. ఇలాగె ఎవరైనా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు గానీ రెవెన్యూ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

నేడు తైబజారు, పశువుల సంత బహిరంగ వేలం పాట

- తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

తూప్రాన్ మున్సిపాలిటీలోని పట్టణంలో తైబజారు, పశువుల సంత నిర్వాహణ గురించి బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 19, బుధవారం ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయంలో ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తామన్నారు. తై బజార్, పశువుల సంత 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను 1, ఏప్రిల్ 2025 నుంచి 31, మార్చి 2026 వరకు వేలంపాట ఒక సంవత్సరం పాటు వర్తించనున్నట్లు తెలిపారు. మిగతా వివరాలకు 90006 50076లో సంప్రదించాలని కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు

- రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు



నవతెలంగాణ-మనోహరాబాద్

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలోని ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు సొసైటీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళాకల్‌లో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ, వీఎస్‌టీ ఇండస్ట్రీస్ సహకారంతో సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి వైద్య సేవలను పొందారు. వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ద్వార రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటీ ద్వార బ్లటడ్ డోనేషన్ క్యాంపులను కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి, సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావ్, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, వైస్ చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు ఒకరికొకరు సమన్వయంతో విజ్ఞానం

- మండల విద్యాధికారి యాదగిరి



నవతెలంగాణ-వెల్దుర్తి

ట్వినింగ్ పాఠశాలల విద్యార్థుల సందర్శనలో భాగంగా మంగళవారం మండల వ్యాప్తంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూర్ ప్రాథమికోన్నత పాఠశాల యశ్వంతరావుపేట్ ప్రాథమిక పాఠశాల అందుగులపల్లి తాండ పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థిని విద్యార్థులు సమన్వయంతో ఆరో తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు ఒకే తాటిపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరు గ్రామంలో సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం తరగతి గది లోపల తరగతి గది వెలుపల అభ్యాసనాన్ని ప్రోత్సహించడానికి విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఉమ్మడి అభ్యసనాన్ని ప్రోత్సహించడమే దీని లక్ష్యం అని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ట్వినింగ్ పాఠశాలల ద్వారా ఒక పాఠశాల ఉండి ఇంకో పాఠశాలకు జ్ఞానాన్ని అందించడం సమ వయస్కుల ద్వారా విజ్ఞానాన్ని నేర్చుకోవడం జరుగుతుందన్నారు. దీనిలో మండల విద్యాధికారి యాదగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరు ప్రధానోపాధ్యాయుడు సీతారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు వెంకటస్వామి శ్రీనివాసరావు నరసింహారెడ్డి చార్లెస్ అర్చన జయసుధ పద్మజ నవనీత శైలజ రాధిక రాము వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి మానేపల్లి గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివిన పదో తరగతి విద్యార్థులకు మంగళవారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడారు నిన్న మొన్నటి వరకు మాతోటి చదువులో ఆటపాటల్లో మా తోబుట్టువులాగా ఉండి పాఠశాలను విడిచి వెళ్లిపోవడం బాధాకరంగా ఉందని 9వ తరగతి విద్యార్థులు అన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడారు మానేపల్లి పాఠశాలలో చదువుకొని ఉన్నత చదువులకు వేరే ప్రాంతాలకు వెళ్లడం తప్పదన్నారు. పాఠశాల జీవితం చాలా అమూల్యమైనదన్నారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రథమ శ్రేణిలో పాసై పాఠశాల పేరును తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, అమోస్ శ్రీనివాస్, ఆజాం, ఈనా సరళ, పోచయ్య, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనుష్య తెలుగు దినపత్రిక
సిద్దిపేట
బుధవారం | 19 మార్చి 2025 | www.navatelangana.com

నత్త నడకన సాగుతున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులు



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్, నిర్మించేందుకు నిధులు మంజూరు చేసిన అధికారుల నిర్లక్ష్యంతో మోడల్ హౌస్ నిర్మాణం పనులు నత్తనడకన జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించాలని, అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు ఆదరబాదరగా ముగ్గు పోసి, పునాది తీసి పనులు ప్రారంభించారు. ప్రారంభించిన పనులు పునాదిలోనే నిలిచిపోయి. నత్త నడకన సాగుతున్నాయి. ప్రభుత్వం మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు మండల కేంద్రంలో నిర్మించిన మోడల్ హౌస్‌ను చూపించి అదే మాదిరిగా గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ అధికారుల నిర్లక్ష్యంతో మండల కేంద్రంలో మోడల్ హౌస్ నిర్మించాల్సిన అధికారులు, పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మండల కేంద్రంలో మోడల్ హౌస్ నిర్మాణం పనులు త్వరతగతిన పూర్తిచేసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సీసీ రోడ్డు వేశారు.. నీళ్లు పోయడం మరిచారు



నవతెలంగాణ-చేర్యాల

మండలం పరిధిలో తాడూరు గ్రామంలోని పోచమ్మ దేవాలయం నుంచి పెద్దవాకిలి వరకు గత కొద్ది రోజుల క్రితం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు వేశారని, కానీ కట్టలు కట్టి నీళ్ల పట్టకుండా కేవలం గడ్డి పరిచి కాంట్రాక్టర్ చేతులు దులుపేసుకున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ముందే ఎండాకాలం కావడంతో నీళ్ల పట్టకుండా వదిలేస్తే రోడ్డు పగుళ్ల పట్టి పూర్వ స్థితికి చేరుకుంటుందన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై కట్టలు కట్టి నీళ్ల పోసి నాణ్యతా ప్రమాణాలు పాటించే విదంగా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సాగు నీరు అందక ట్యాంకర్‌తో నీరు

- తిమ్మారెడ్డిపల్లిలో ఓ రైతు కష్టాలు



నవతెలంగాణ- కొండపాక

మండే ఎండలకు నీరు ఆవిరి అయిపోతుంది. వేసిన పంటలకు తడి అందడం లేదు. ఉన్న బోరు నీరు వచ్చినప్పటికీ చివరి మడి వరకు నీరు అందడం లేదు కళ్ళముందే పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఉండలేక రైతు ట్యాంకర్ ద్వారా నీరు పెడుతున్నాడు కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మ్యాడల కిష్టయ్య అనే రైతు తనకున్న రెండు ఎకరాల భూమిలో వరి పంట సాగు చేశాడు. పంట సాగునీరు అందకపోవడంతో పంట ఎండిపోయే పరిస్థితి వచ్చింది కాపాడుకోవడం కోసం ట్యాంకర్ల ద్వారా నీరు పోస్తూ పంటను కాపాడుకుంటున్నాడు. ఈ పంట పొలం పక్కనుంచే తపాస్ పల్లి కాలువ ఉన్నప్పటికీ సాగునీరు రాకపోవడంతో అలాంటి పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా తపాసుపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

తై బజార్, పశువుల సంత వేలం ఆదాయం రూ.39 లక్షలు



నవతెలంగాణ-దుబ్బాక

2025 -26 ఆర్థిక సంవత్సరానికి దుబ్బాక పట్టణంలోని తైబజార్, పశువులు, మేకల సంతలకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా మున్సిపాలిటీకి రూ.39,11,500 ఆదాయం సమకూరిందని కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన కిష్టమ్మగారి సుధాకర్ రెడ్డి రూ.11,11,200 లతో తైబజార్ ను, నల్గొండ జిల్లా నార్కట్ పల్లికి చెందిన దూదిమెట్ల వెంకటేశ్వర్లు రూ.28,03,000 లు వేలంపాట పాడి పశువులు, మేకలు, గొర్రెల సంతను దక్కించుకున్నారని వివరించారు.తదుపరి చర్యల కోసం స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్ కు నివేదిస్తామన్నారు.

నిర్వాసితుల సమస్యలను తీర్చండి



నవతెలంగాణ-గజ్వేల్

నిర్వాసితుల సమస్యలను తీర్చాలని మాజీ సీఎం కేసీఆర్‌ను మల్లన్న సాగర్ యువ నిర్వాసితులు కోరారు. మంగళవారం కేసీఆర్‌కు బహిరంగ లేఖను విడుదల చేశారు. వారు లేఖలో.. శాసనసభ సమావేశాలకు వెళ్లి మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలు, రావాల్సిన ప్యాకేజీ, ప్లాట్లు, ఒంటరి మహిళలకు ప్యాకేజీ, తదితర అంశాలు పెండింగ్లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి కేసీఆర్ కృషి చేయాలన్నారు. ఒకవేళ శాసనసభకు వెళ్లలేని పరిస్థితి ఉంటే కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ క్షేత్రంలోనే ఉండటం వల్ల మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించే నాథుడు లేకపోయినట్టు ఆవేదన చెందారు. సమస్య పరిష్కారం కేసిఆర్ శ్రద్ధ వహించాలని కోరారు. ఈ విషయంలో స్పందించకపోతే వ్యవసాయ క్షేత్రాన్ని ముట్టడిస్తామని పేర్కొన్నారు.

ఎంజేపీ గురుకుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడ్డ బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా డీసీఓ మహదేవుని శివప్రసాద్ కోరారు. 6, 7,8,9వ తరగతుల్లో చేరాలనుకునే బాల, బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కొండపాక మండల కేంద్రం లోని మెదక్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఏడాది ఆదాయం రూ .1,50,000 లుగా, పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ.2లక్షల ఆదాయ పరిమితి మించకూడదని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో విద్యార్థి బోన ఫైడ్, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకారణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఫోన్ నెంబర్, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో కచ్చితంగా ఉండాలన్నారు. సం బంధిత వెబ్సైట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని డీసీఓ శివప్రసాద్ తెలిపారు.


ధర్మరెడ్డిపల్లిలో ఉచిత పశువైద్యం



నవతెలంగాణ-గజ్వేల్

వ్యవసాయ మార్కెట్ కమిటీ గజ్వేల్ వారి ఆధ్వర్యంలో ధర్మారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత పశువుల వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ రమేష్ బాబు, అసిస్టెం ట్ డైరెక్టర్ వెటర్నరీ గజ్వేల్ వారి సిబ్బంది పశువులకు గర్భకోశ నివారణ వ్యాధి, సాధారణ జబ్బుల గురించి సుమారుగా 105 గేదెలకు, సుమారుగా 20 ఆవులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్‌రెడ్డి, కార్యదర్శి జాన్ వెస్లీ, ప్రథమ శ్రేణి కార్యదర్శి, సర్దార్ ఖాన్, మార్కెట్ వైస్ చైర్మెన్ గౌరవ పాలక వర్గ సభ్యులు నర్సింహారెడ్డి కర్ణకర్‌రెడ్డి నరసాగౌడ్, పాల్గొన్నారు.

ఘనంగా డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ డే



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ డే (లేదా) పై డేను బీఎస్సీ విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమంలో వివిధ తరగతుల విద్యార్థినులు పై ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అనిత అబ్రహం మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కళాశాల మ్యాథ్స్ విభాగాధిపతి డాక్టర్.కే.సరోజ మ్యాథమెటిక్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. గణిత శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్. శ్రీలత, 22/7 గురించి సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇంటర్ పరీక్షల్లో ఐదుగురు విద్యార్థుల డీబార్

నవతెలంగాణ-సిద్దిపేట: సిద్దిపేట జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులు డిబార్ అయ్యారని డీఐఈఓ రవీందర్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన పదో రోజు సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్ష కొనసాగిందన్నారు. ఈ పరీక్షల్లో భాగంగా జిల్లాలోని కోహెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలకులు సందర్శించారన్నారు. ఆ కేంద్రంలో కాపీ కొడుతున్న ఐదుగురు విద్యార్థులను బోర్డు పరిశీలకులు మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేశారని అన్నారు. కాగా జిల్లాలోని 27 పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల కమిటీ బృందం, హై పవర్ కమిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సందర్శించాయని వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 12 మంది విద్యార్థులు డిబార్ అయినట్లు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యత వ్యక్తిగత అభివృద్ధికి దోహదం

- జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రతి వ్యక్తిలోని గుణాత్మకమైన ఆర్థిక అక్షరాస్యత స్థాయి వారి వ్యక్తిగత, కుటుంబాల అభివృద్ధికే కాకుండా, సమాజ ఆర్థికాభివృద్ధికి, దేశ, సుస్థిరమైన పురోభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్. గోపాల సుదర్శనం రచించిన "ఫైనాన్సియల్ లిటరసీ" (ఆర్థిక అక్షరాస్యత) పుస్తకావిష్కరణ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి మార్కెట్ కేంద్రీకృత ఆధునిక ప్రపంచములో వ్యక్తుల, సంస్థల, మరియు వివిధ విభాగాల ఆధాయ వనరులు సమకూరే దారులు, పద్ధతులు పెరుగుతున్నప్పటికీ, అవసరాలను తీర్చుకునే అంశాలలో ఆర్థిక పరిజ్ఞాన లేమితో వెనుకబడడం జరుగుతందని, రోజు వారి కనీస అవసరాలను తీర్చుకొలేక తడబడుతు అప్పుల ఊబిలోకి లాగ బడుతున్నారని అందుకు గల ప్రధాన కారణం వారిలో ఆర్థిక అక్షరాస్యత లోపించడమే అని అన్నారు. వ్యయాల నియంత్రణ లేకపోవడం, భవిష్యత్తు అవసరాలను సరిగా అంచనా వేయలేకపోవడం, అత్యాశతో పెట్టుబడుదారుల ఎంపికలో తప్పుటడుగులు వేయడం, మౌలికమైన ఆర్థిక అంశాలలో కనీస పరిజ్ఞానం లోపించడం వల్ల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణను, పొదుపు ప్రాధాన్యతను, సమర్థవం తమైన ఆర్థిక ప్రణాళికల తయారి, పెట్టుబడుల ఆవశ్య కతను, నైపుణ్యాల అభివృద్ధి లాంటి అంశాలను సానుకూల దృక్పథంతో విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. సునీత, మాజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అయోధ్య రెడ్డి, కళాశాల అకాడమిక్ క్వాలిటీ విభాగం కన్వీనర్ మధుసూదన్, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు అడ్మిషన్స్ తీసుకుంటున్న ప్రయివేట్ విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు వినతి పత్రం అందజేసినట్లు ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మి షన్లు చేస్తున్నారని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి విద్యా సంస్థలు అదేవిధంగా అనేక ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నాయన్నారు. పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఈ ముందస్తు అడ్మిషన్ చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎన్నోసాల వినతి పత్రం అందజేసినట్టు చెప్పారు. అకాడమీ ఇయర్ పూర్తికాకముందే రూల్స్‌కి అతీతంగా కార్పొరేట్ , ప్రయివేటు విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు ముందస్తు పుస్తకాలు అమ్మకాలు చేసిన విద్యాశాఖ ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యలు తీసుకోకపోవడం వెనకాల జిల్లా విద్యాశాఖ అధికారులకు మండల విద్యాశాఖ అధికారులు మొండిగా వ్యవహరిస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షాన ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షులు అభి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలి



నవతెలంగాణ-సిద్ది పేట

ఎల్ఆర్ఎస్‌ను ప్రభుత్వం వెంటనే ఎత్తివేసి ఉచితంగా రెగ్యులర్ చేస్తూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించాలని రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జంగం రాజలింగం డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో ప్లాట్ల యజమానులను నిలువు దోపిడీ చేయడానికి కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో 25 లక్షల పైగా దరఖాస్తులు చేసుకున్న ప్లాట్ల యజమానులకు భయాందోళన గురి చేస్తూ రిజిస్ట్రేషన్ నిలిపివేయడం, ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా రెగ్యులర్ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఈరోజు గద్దెనెక్కిన తర్వాత ఎల్ఆర్ఎస్ పేరుతో ఖజానా నింపుకోవడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు. ముందుగా సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంటూ రవి, జిల్లా సభ్యులు శంకర్, మల్లారెడ్డి, కృష్ణ, యాదగిరి, ప్రశాంత్, శ్రీనివాస్, మల్లయ్య, మధు, ప్రవీణ్ రెడ్డి, రాజు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష సంబరాలు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాష సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆదర్శ పాఠశాల డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, కిచెన్ షెడ్, స్పోర్ట్స్ గ్రౌండ్ మొదలగు వాటిని పరిశీలించి చాలా బాగున్నాయని ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి తమ విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులకు పద్యపఠన పోటీలు, బుర్రకథ పోటీలు, ధారాళంగా చదివే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ సుమారు రూ.7వేల విలువైన మెమొంటోలు, పరీక్షా ప్యాడ్లు, వాటర్ బాటిల్స్, 300 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు డిప్యూటీ డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించి, తెలుగు భాష పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. అనంతరం ప్రధానో పాధ్యాయులు, డైరెక్టర్‌ను మెమొంటో అందచేసి శాలువాతో సన్మానించారు.నరేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శివ ప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, ఉపకులాల జనాభా ప్రకారం నిధులు కేటాయించి ఖర్చుచేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వానికి గుర్తు చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీల రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని హమీని, ఎస్సీ కార్పొరేషన్‌ను మాల, మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్‌లుగా విభజిస్తామనే హమీలను నిలబెట్టుకోవాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌కు చైర్మెన్‌ను నియమించినప్పటికి కొత్త యాక్షన్ ప్లాన్ విడుదల చెయడం లేదు. గతంలోని పెండింగ్ సబ్సిడీలను విడుదల చేయడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ ఎస్‌డీఎఫ్ చట్టం ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయిస్తున్నప్పటికి ఖర్చు అంతంతా మాత్రమే. 2024-25 బడ్జెట్‌లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 33,127 వేల కోట్లను కేటాయిం చగా కేవలం రూ.9,824 కోట్లను మాత్ర మే ఖర్చు చేశారు. ఖర్చు 29.7 శాతం మాత్రమే. దాదాపు పది శాఖలు ఒక్క రూపాయి కూడ ఖర్చు చేసిన పాపానికి పోలేదన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసి మళ్ళీ బడ్జెట్ వస్తున్నప్పటికి ఇంకా రూ.23,303 కోట్లను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చెస్తున్నారు. నేడు ప్రవేశపెట్టే బడ్జెట్ లో జనాబా ప్రాతి పథికన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల అధ్యక్షులు చంద్రం పాల్గొన్నారు.

ఐక్యంగా ఉందాం వాటా సాధిద్దాం : శ్రీహరి యాదవ్



నవతెలంగాణ-దుబ్బాక : యాదవ సమాజం నేడు వివక్షకు గురవుతుందని కేబినెట్‌లో ఒక్క యాదవ మంత్రి లేకపోవడమే అందుకు నిదర్శనమని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ విమర్శిం చారు. యాదవులంతా ఐక్యంగా ఉంటేనే అధికారంలో వాటా సాధిస్తామన్నారు.మంగళవారం దుబ్బాకలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ మండల సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు పయ్యావుల రాములు యాదవ్,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిళ్ల ఐలయ్య యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్,గొల్ల రాజేశ్వర్ యాదవ్,సిద్దినబోయిన శ్రీనివాస్ యాదవ్‌లు ముఖ్యాతిథులుగా హాజరై మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.దుబ్బాక మండల నూతన అధ్యక్షులుగా పొన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా సల్కం గాంధీ, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల పర్శరాములు యాదవ్, కార్యదర్శి ఆసరి సుధాకర్ యాదవ్,యువజన విభాగం అధ్యక్షుడిగా దొరగొల్ల శ్రీకాంత్ యాదవ్,ఉపాధ్యక్షుడిగా సల్కం బాలకిషన్, పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.

పది పరీక్షలోని ఏడు పేపర్లు ఏడ్రోజుల్లో..

- సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షా పత్రాల ఓపెన్
- 79 సెంటర్‌లు, 14,124 మంది విద్యార్థులు
- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

త్వరలో జరగబోయే ఈ ఏడాది పదో తరగతి వార్షిక పరీక్షలు ఏడు రోజులపాటు ఏడు పరీక్షలు జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 79 సెంటర్లలో 74 ప్రభుత్వ, 5 ప్రయివేటు సెంటర్లు ఉన్నాయి. 14124 మంది విద్యార్థుల్లో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల నుంచి 14,110 మంది విద్యార్థులు రెగ్యులర్‌గా, 14 మంది ప్రయివేటుగా పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు 1763 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. 7124 మంది బాలురు, 7000 మంది బాలికలు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున ఉంటారన్నారు. జిల్లాలోని 25 పోలీస్ స్టేషన్లలో ప్రశ్న పత్రాలు భద్రపరిచినట్లు తెలిపారు. సెట్ వన్ పేపర్ విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని, ఎప్పుడైనా పేపర్ లీక్ అయిన, ప్రభుత్వ ఆదేశాలతో సెట్ టు పేపర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 79 మంది చీఫ్ సూపరింటెంట్స్, 79 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌ను నియమించినట్లు తెలిపారు. బోర్డు సూచనలతో నాలుగు ఫ్లయింగ్ స్కాడు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. 24 పేజీలతో కూడిన ఆన్సర్ బుక్లెట్‌ను ఈసారి కొత్తగా విద్యార్థులకు అందిస్తున్నామని, దానిపై బార్ కోడ్, క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపారు. సైన్స్ పరీక్షలకు మాత్రం 12 పేజీల బుక్లెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. చేతి గడియారాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు వేటిని కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షల నిర్వాహకులు లక్ష్మయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.

25 శాతం తగ్గింపు రాయితీని సద్వినియోగించుకోవాలి

- అడిషనల్ కాలెక్టర్ గరిమా అగ్రవాల్



నవతెలంగాణ-సిద్దిపేట

ఎల్ఆర్ఎస్ రుసుముపై 25 శాతం తగ్గింపు రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ కోరారు. మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, ఆర్‌పీలతో ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులు మార్చి 31లోగా రాయితీ సద్వినియోగం చేసుకొని, పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. కమీషనర్ ఆశ్రిత్ కుమార్ మాట్లాడుతూ.. అనధికారలే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకై పురపాలక సంఘ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేశామన్నారు. రాయితీ అవకాశన్ని పట్టణ ప్రజలంతా కూడా సద్వినియోగం చేసుకొని, మీ ప్లాటును క్రమబద్ధీకరించుకావాలని సూచిం చారు. ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే హెల్ప్ లైన్ నంబర్ 950550 7248 కి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ బలమే విద్యార్థుల వికాసానికి పునాది

- మనో వికాస శాస్త్రవేత్త, విద్యా కౌన్సిలర్ డాక్టర్ వీరేందర్



నవతెలంగాణ-సిద్దిపేట

కుటుంబ బలమే విద్యార్థుల వికాసానికి పునాదని, కుటుంబంలోని తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ల ప్రభావం విద్యార్థులపై బలంగా ఉంటుందని ప్రముఖ మనో వికాస శాస్త్రవేత్త, విద్యా కౌన్సిలర్ డాక్టర్ సి. వీరేందర్ అన్నారు. సోమవారం రాత్రి జరిగిన ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. కుటుంబంలోని సభ్యుల ప్రవర్తన విద్యార్థులపై ఉంటుందన్నారు. పిల్లలకు సరైన భోజనం, బట్టలు అందించడం ముఖ్యం కాదని, వారు ఎదుగుతున్న తీరును పరిశీలించాలని, వారి వికాసానికి అవరోధమైన పరిస్థితులను దూరం చేయాలన్నారు. కుటుంబం ఎంత బలంగా ఉంటే విద్యార్థులు అంత బలంగా వికసిస్తారని చెప్పారు. ఇన్నోవేషన్ క్లబ్ ఏర్పాటు చేసుకొని అవరోధాలను అధిగమిస్తూ అద్భుత ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. అవసరమైన సాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ రిటైర్డ్ ఇంజనీర్, పాఠశాల పూర్వ విద్యార్థి కిషన్, టూ టౌన్ సీఐ ఉపేందర్, తదితరులు మాట్లాడారు. ఉత్సవానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు గీతాదేవి, జీ. తిరుపతిరెడ్డి , వెంకటరమణ, శ్రీదేవి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, వజ్రమ్మ, రామ్మోహన్ గౌడ్, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ ల్యాబ్ ప్రారంభించిన జిల్లా విద్యాధికారి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం బురుగుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలైన లైన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ, టీవైఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఇంగ్లీష్ ల్యాబ్ లైబ్రరీని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ మాజీ అధ్యక్షుడు, పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు వి.సత్యనారాయణ విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాధికారి పాఠశాలకు విచ్చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను జిల్లా విద్యాధికారి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. త్వరలో జరగబోవు వార్షిక పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదివి మంచి ఫలితాలను సాధించా లన్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అమూల్య సలహాలు ఇచ్చినందుకు ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రఫీక్, అర్జున్, కవిత, ప్రసన్నలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు పోచయ్య, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫాలపై రాజకీయం చేయొద్దు



నవతెలంగాణ-సిద్దిపేట : రంజాన్ మాసంలో స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న రంజాన్ తోపాలపై తంజీం నాయకులు రాజకీయం చేయవద్దని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ప్రజలు పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ముస్లిం కమ్యూనిటీకి చెందిన పెద్దలు, వ్యాపారస్తులు, స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వాహకులు రంజాన్ కిట్టులను అందజేస్తున్నారన్నారు. సిద్ధిపేట పట్టణంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆర్ఆర్, మస్కటి డైరీ సంస్థకు చెందిన నిర్వాహకులు రంజాన్ తోఫాలను నిరుపేద ముస్లిం ప్రజలకు అందించాలని తంజీమ్ కు అప్పగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు, డీసీసీ జనరల్ సెక్రెటరీ మున్నా, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, సిద్దిపేట పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షులు ఫయాజ్, స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ హర్షద్, బాబ్బు, ఫాయాజ్, నాజ్జు, తదితరాలు పాల్గొన్నారు.

పిల్లల పూర్తి బాధ్యత జిల్లా పాలన పర్యవేక్షణ విభాగందే

- డిస్టిక్ వెల్ఫేర్ అధికారి లక్ష్మి కాంత్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట

పిల్లల పూర్తి బాధ్యత జిల్లా పాలన పర్యవేక్షణ విభాగం చూసుకుంటుందని డిస్టిక్ వెల్ఫేర్ అధికారి లక్ష్మి కాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామంలోని ఆత్మహత్య చేసుకున్న కేమ్మసారం నాగరాజు దంపతుల ఇంటి వద్దకు వచ్చారు. పిల్లలను పరామర్శించి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిస్టిక్ వెల్ఫేర్ అధికారి మాట్లాడుతూ.. దంపతులు చనిపోవడంతో పిల్లల యొక్క చదువు, పరిరక్షణ పూర్తి బాధ్యత జిల్లా పాలన పర్య వేక్షణ విభాగం చూసు కుంటుందన్నారు. దశ దినకర్మ అయిపోయిన తర్వాత తీసుకెళ్లి మంచి హాస్టల్లో పెట్టి చదివిస్తామని జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ నర్సింలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి, అరికేపూడి రఘు సేవా ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ రఘు, అంగన్వాడి టీచర్ రాణి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 19 మార్చి 2025 | www.navatelangana.com

డంపింగ్ యార్డ్‌తో ప్రజలకు ఇబ్బందులు

-యార్డులో మంటలు రోజురోజుకు అధికం

నవతెలంగాణ-గజ్వేల్



డంపింగ్ యార్డ్ మూలంగా మున్సిపాలిటీ సమీప గ్రామాలైన బయ్యారం, దాచారం, అనంతరావుపల్లి, రాగట్లపల్లి గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత పక్షం రోజులుగా డంపింగ్ యార్డులో మంటలు వ్యాపించి, పొగలు అధికమై ఆ పొగలు గ్రామాల మీదుగా వీస్తున్నాయి. డంపింగ్ యార్డులో చెత్తాచెదారంతో పాటు కలుషిత పదార్థాలు ఉండటం వల్ల రీసైకిల్ చేస్తున్న క్రమంలో ఏర్పడుతున్న మంటలు మూలంగా వేస్తున్న పొగ వాసన వెదజల్లుతుందని గ్రామీణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అంతేగాకుండాగజ్వేల్ నుంచి బయ్యారం, సింగాటం, దాచారం, అనంతరావుపల్లి, అమ్మదిపూర్, కొల్లూరు గ్రామాల మీదుగా సిద్దిపేట వెళుత్తున్న ప్రయాణికులకు పొగ మంచుతో ఇబ్బందులు కలుగుతున్నట్లు ప్రయాణికులు తెలిపారు. అంతేకాకుండా సమీప గ్రామాలకు పొగ మంచు చేరుకొని ఊపిరి తీయడం కష్టంగా ఉంటుందని ఆ గ్రామస్తులంటున్నారు. డంపింగ్ యార్డులో మంటలను నివారించి, పొగల నుంచి కాపాడవల్సిన అవసరం ఉందని సమీప గ్రామస్తులు కోరుతున్నారు. పక్షం రోజులుగా భరిస్తూ వస్తున్నామని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలి

-రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవీ రవీందర్

నవతెలంగాణ-గజ్వేల్



ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలని రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవిరవీందర్ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం రైతులు కష్టపడి వేసిన వరి పంటకు నీరు లేక ఎండిపోయి నష్టం కల్గింది. అలాంటి రైతులకు ఎకరానికి రూ.15వేల చొప్పున పంట నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపు లేక చెరువులను నింపక రైతులకు తీవ్రంగా నష్టం కల్గించిదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంపై సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారన్నారు. చెరువుల్లో నీరు లేక, భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు లేక, కరెంటు సరిగ్గా రాక మోటార్లు కాలిపోవడంతో పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులున్నారు.

వర్గల్ ఎంపీడీఓగా మచ్చేధర్ బాధ్యతలు

నవతెలంగాణ-వర్గల్



వర్గల్ మండల ఎంపీడీఓగా మచ్చేధర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబ్ నగర్ జిల్లాలోని రాజపూర్ మండలం నుంచి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన వారికి ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఘనస్వాగతం పలికి సలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుంటుంబానికి స్నేతులు చేయూత

నవతెలంగాణ-రాయపోల్



మండలంలోని మంగాజ్‌పల్లి ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మోళ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని 2001 - 20002 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు మంగళవారం పరామర్శించి, కుటుంబ సభ్యులకు రూ.15 వేల ఆర్థిక సాయం, 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు నాగరాజు, శ్యామ్ రావు, జనార్ధన్, గ్రామస్తులు కొమ్ము కుమార్, కొన్నింటి నర్సింలు, ఎల్లం, గణేష్, రమేష్, ప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

-ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్

నవతెలంగాణ-మర్కుక్



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాటిందని ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మాజీ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన బక్కల బాలమణికి రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాయత్రి బాలనర్సయ్య, నాయకులు పత్తి బాబు, మంతూరి సత్తయ్య, పత్తి రమేష్, వనం సంతోష్, ఎండీ. లతీఫ్ బోలబోయిన మహేష్ , పడిగే వెంకటేష్, మాదరి రాజు, కటికే నారాయణ, బచ్చన అశోక్, లింగ యాదగిరి, తదితరులున్నారు.

మహిళా దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం

-జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు పబ్బ మాధవి అశోక్

నవతెలంగాణ-దౌల్తాబాద్



సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగము ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఏఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ దౌల్తాబాద్‌లో నిర్వహిస్తామని సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు పబ్బా మాధవి అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య మహిళామణులు పాల్గొనవచ్చున్నారు. ఈ వేడుకలలో క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలు, పాటల పోటీలతో పాటు వివిధ రకాల వినూత్న పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని పిలుపునిచ్చారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన ఉస్మానియా విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు మంగళవారం సందర్శించారు. విజ్ఞాన విహారయాత్రలో భాగంగా వారు సిద్దిపేట కళాశాలలో మత్స్య శాస్త్ర విభాగంలో జరిగే ప్రయోగాలను, అభివృద్ధి కార్యక్రమాలను వీక్షించారు. అంతర్జాతీయ పరిశోధనలు బయో ఫ్లాక్, ఆక్వా కల్చర్, ఆక్వాటిక్ హబ్, ఫిష్ పాండ్, హైడ్రో ఫోనిక్స్, లాబోరేటరీ సౌకర్యాలను సందర్శించారు. యూనివర్సిటీలో లేని సౌకర్యాలను ఇక్కడ ఏర్పాటు చేశారని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర, మత్స్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అయోధ్య రెడ్డి, సైఫాబాద్ కళాశాల నుండి బీ.జెడ్ సి, బిటి.జెడ్.సి, బిటి.జడ్.బి, బి. జడ్.జి కోర్సులకు సంబంధించిన విద్యార్థులు, బయోటెక్నాలజీ విభాగాధిపతి స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన సంజీవ్‌కు సన్మానం

నవతెలంగాణ-నంగునూరు



పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీగా పని చేస్తున్న జి.సంజీవ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బెజ్జంకిలో జూనియర్ లెక్చరర్ హిందీగా నియామకం చేయబడ్డారు. మంగళవారం ప్రధానోపాధ్యా యులు ప్రభాకర్ రావు, ఉపాధ్యాయ బృందం సంజీవ్‌ను ఘనంగా సన్మానిం చారు. అదే విధంగా పదో తరగతి వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకమని చెప్తూ విద్యార్థులందరూ బాగా చదివి మంచి పౌరులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలి

-ఎండిన వరి పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-బెజ్జంకి



ఎండిన వరి పంటలకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ప్రభుత్వం అందజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామ శివారులో ఎండిపోయిన వరిపంటలను సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు లింగంపల్లి మల్లేశం, బండ మహేందర్, భూపతి శ్రీకాంత్, సంఘ హరీష్, కుంభం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 కోట్లతో పోతారం రోడ్డకు మహార్ధశ

-సుమారు 4.8 కి.మీ పోతారం రోడ్డుకు ప్రతిపాదనలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రం నుంచి జిల్లా అనుసంధానమైన పోతారం రోడ్డును నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్టు ఆర్అండ్‌బీ శాఖ అధికారులు మంగళవారం తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో జిల్లా అనుసంధానానికి పోతారం రోడ్డు ఒక్కటే ఎంపికవ్వడం హర్షనీయం.

సాంఘిక సంక్షేమశాఖాధికారిగా జడల రమేశ్

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రానికి చెందిన జడల రమేశ్ సాంఘిక సంక్షేమశాఖాధికారిగా నియమా కమైయ్యాడు. మంగళవారం మండల కేంద్రంలోని పలువురు గ్రామస్తులు జడల రమేశ్ ను అభినందించారు.

మొబైల్ అంగన్వాడీ సెంటర్లను రద్దు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శిలి కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ఐసీడీఎస్‌లను రద్దు చేసే పీఎం శ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్వాడి సెంటర్లను వెంటనే రద్దు చేయాలని, నూతన విద్యా విధానం రద్దు చేసి, అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్, మినీ టీచర్ల జీత భత్యాలు పెంచే విధంగా బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల్ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ముందు అంగన్వాడి టీచర్లు, హాయాలు, మినీ టీచర్లు, పెద్ద ఎత్తున సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్‌కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాముని గోపాలస్వామి మాట్లాడుతూ.. దేశంతో పాటు రాష్ట్రంలో ఐసీడీఎస్ ప్రారంభమై 50ఏండ్లు అవుతుంది. ఐసిడిఎస్ ను సంస్థాగతం చేయాలని, ఇందులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, ఆయాలను, మినీ టీచర్లను పర్మినెంట్ చేయాలని అనేక సంస్థలు, సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టు తెలియజేశాయి. ఈ అంశాలను పరిశీలించి పరిష్కారం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వహించడం లేదు. ఇలాంటి పరిస్థితిలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూడటం అన్యాయం. ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రలకు పోటీగా 3-6 సం॥ల పిల్లలతో పీఎం శ్రీ పథకం క్రింద ప్రయిమరీ (ఎలిమెంటరీ) కేంద్రలను 28 జిల్లాలలో 56 కేంద్రాలను ప్రారంభించాలని, ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ నిర్ణయం ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే చర్యలు తప్ప మరొకటి కాదు. దీంతోపాటు రాష్ట్రంలో మొబైల్ అంగన్ వాడి సేవల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తెస్తున్నది. దీనివల్ల అంగన్వాడీ కేంద్రం, కేందఅర టీచర్, హెల్పర్ అందించే సేవలు ప్రజలకు దూరమవుతాయి. ఇవేవి లేకుండా కేవలం ప్రజలకు టిహెచ్ ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పకనే చెబుతున్నది. వీటితో పాటు వచ్చే విద్యా సంవత్సరం రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధాన చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నది. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎ ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నది. పేద ప్రజలతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు నష్టం కల్గించే ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకవాలి. ఐసిడిఎస్ ను యదావిధిగా కొనసాగించాలినీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కంద బోయిన ఎల్లయ్య, జిల్లా కోశాధికారి జి భాస్కర్, సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, సీఐటీయూ జిల్లా నాయకులు అమ్ముల బాల నరసయ్య. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

-అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్

నవతెలంగాణ-దుబ్బాక

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అకాంక్షించారు.చదువులో అశ్రద్ధ వహించవద్దని.. నిర్దిష్ట ప్రణాళికతో చదువుకుంటే ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత స్థాయిల్లో ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దనున్న టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. తానే ఓ టీచరుగా విద్యార్థులకు పలు సబ్జెక్టుల్లోని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.డయాగ్రామ్ లు వేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల్ని తెలుసుకున్నారు.సరైన సమాధానం చెప్పిన విద్యార్థులను అభినందించారు.అనంతరం కిచెన్ ను, స్టోర్ రూమ్, భోజనశాలలను, వంట సామాగ్రిని, వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వంటగది, భోజనశాలలను పరిశుభ్రంగా ఉంచాలని, మెను ప్రకారమే భోజనాన్ని అందించాలన్నారు.సివిల్ సప్లై అధికారులకు పాత బియ్యాన్ని పంపించాలని ఫోన్ లోనే ఆదేశించారు.ఆర్వో ప్లాంట్ కావాలని ప్రిన్సిపాల్ ఏ.సుజాత విజ్ఞప్తి చేయగా నివేదికను అందించాలని మున్సిపల్ ఏఈ శ్రీకాంత్ ను, అలాగే పాఠశాలలో ఈగలు,దోమలు వ్యాప్తి చెందకుండా మున్సిపల్ అధికారులు శానిటేషన్ పనులను చేయించాలని కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. వారి వెంట ఎంఆర్ఓ ఈ.సంజీవ్ కుమార్,ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ, ఎంఈఓ జోగు ప్రభుదాస్, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పలువురున్నారు.



ఎండిన పంటకు నష్టపరిహారం ఇవ్వాలి

- ఎకరాకు రూ.50వేలు అందజేయాలి
- సీపీఐ(ఎం) కొండపాక మండల కమిటీ డిమాండ్



నవతెలంగాణ-కొండపాక

వర్ష భావ పరిస్థితుల వల్ల ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎండిన వరి పంటలను మండల పరిధిలోని వెలికట్ట, తదితర గ్రామాలలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నరసయ్య మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి ముందుచూపు లేకపోవడం వల్ల మల్లన్న సాగర్ తలాపునున్న మండలంలో వరి పంటలు ఎండిపోతున్నాయని, దీంతో మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తపాస్పల్లి ప్రాజెక్ట్ నుంచి కొండపాక మండలంలోని గ్రామాల చెరువులు, కుంటలు నింపి రైతాంగాన్ని ఇప్పటికైనా ఆదుకోవాలని కోరారు. ఎండల తీవ్రతకు బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు వేసిన వరి పంటలు మొత్తం ఎండిపోయిన పరిస్థితి ఉందన్నారు. వేసిన వరికి రూ. 30 నుంచి రూ.40 వేల వరకు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఎండిన వారి పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలన్నారు. ఇప్పటికైనా ఆ ప్రాజెక్టుల ద్వారా మండలంలోని చెరువులు, కుంటలు నింపి వెలికట్ట, అంకిరెడ్డిపల్లి, బందారం, దర్గా, దుద్దెడ, విశ్వనాథ్ పల్లి, రవీంద్ర నగర్, గ్రామాలకు కాలువలు నిర్మాణం చేసి కుంటలు, చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), రైతు సంఘం జిల్లా నాయకులు మూడోజు కనకాచారి, నాయకులు బర్మ యాదయ్య కనకయ్య సీఐటీయూ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం..పంటలు ఎండుముఖం

- గుండారంలో ఎండిన వరిపైరును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



నవతెలంగాణ-బెజ్జంకి

రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం సాగునీరందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఎండుముఖం పడుతున్నాయని.. దేశానికి అన్నం పెట్టే రైతుల సమస్యలను ఎమ్మెల్యే గాలికొదిలేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసహనం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని గుండారం గ్రామంలో సాగునీరందక ఎండుముఖం పట్టిన పలువురు రైతుల వరిపైరులను ఆయన, బీఆర్ఎస్ శ్రేణులు, పలువురు రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం చౌదారం, గుండారం గ్రామ శివారులోని రంగనాయక జలాశయం నుంచి పంటలకు నీరందించే ఎస్-5 సాగు నీరు కాల్వను పరిశీలించి సంబంధిత జలాశయ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి రైతులకు సాగు నీరందించాలని కోరారు. ఎండిన వరి పైరులకు ఎకరానికి రూ.20 వేలు నష్టపరిహారం ప్రభుత్వమందించాలని రసమయి డిమాండ్ చేశారు.త

సాగునీరు కోసం మూడు గ్రామాల రైతులు వాగ్వాదం

- సిద్దిపేట ముస్తాబాద్ రహదారిపై ధర్నాకు దిగిన మాచాపూర్ గ్రామ రైతులు
- ఘటనా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించిన డీఈ, సీఐ, ఎస్సై



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

తమ గ్రామానికి నీరు రాకుండా రెండు గ్రామాలకు చెందిన రైతులు అడ్డుకట్ట వేశారని ఆరోపిస్తూ వెంటనే తమ గ్రామానికి నీటిని విడుదల చేయాలని కోరుతూ సిద్దిపేటరూరల్ మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన రైతులు నారాయణరావుపేట మండలం పరిధిలోని కోదండరావుపల్లి, బంజరుపల్లి గ్రామ రైతులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం తమకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుతూ సిద్దిపేట, ముస్తాబాద్ రహదారిపై ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోదండరావుపల్లి, బంజరుపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు తమ గ్రామానికి నీరు రాకుండా రంగనాయక సాగర్ కెనాల్‌లో అడ్డుకట్ట వేసారని, వెంటనే అడ్డుకట్టను తొలగించి తమకు నీటిని విడుదల చేయాలని కోరారు. నీళ్ల లేక తమ పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని వాపోయారు. దీంతో రైతుల ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న రూరల్ ఇరిగేషన్ డీఈ విద్యాసాగర్, రూరల్ సిఐ శీను, ఎస్ఐ అపూర్వ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకొని మూడు గ్రామాలకు చెందిన రైతులతో మాట్లాడి ఒకటి రెండు రోజుల్లోగా మాచాపూర్ గ్రామానికి నీళ్ల వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు.

లక్ష్యాలను మెరుగుపరుచుకునేలా కృషి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

బ్యాంకర్లు వివిధ సెక్టార్లలో ఇచ్చిన లక్ష్యాలను మెరుగు పరుచుకునేలా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఐడిఓసిలో బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులతో త్రైమాసిక డీసీసీ, డిఎల్ఆర్‌సి అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ముద్ర లోన్ సహా అన్ని రంగాల పథకాలు, కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో బ్యాంకర్లు, అధికారులు సమిష్టిగా కృషి వందశాతం లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రయారిటి, నాన్ ప్రయారిటి సెక్టార్‌లో జిల్లాలో టార్గెట్‌ను త్వరగా పూర్తిచేయాలని, జిల్లాలో మంజూరైన ఋణాల వివరాలు ఆన్ లైన్ నమోదు ఆలస్యం కాకుండా చూడాలని, డైరీ, మెకనైజేషన్‌పైనే ఎక్కువగా ఉన్నందున ఇతర రంగాలైన పౌల్ట్రీ, గొర్రెల పెంపకం మొదలైన వాటిపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య శాఖలు, పీఎం విశ్వకర్మ ఋణాల మంజూరులో బ్యాంకర్లు అవసరానికి అనుగుణంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదే విధంగా లక్ష్యాల సాధనలో సమస్యలు ఎదురై నట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, అదేవిధంగా బ్రాంచీల వారీగా గ్యాప్ లేకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో చివరగా నాబార్డ్ వారు జారీ చేసిన పొటెన్సియల్ లింకెజి ప్లాన్ 2025-26 ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం హరిబాబు, డీఆర్డిఓ జయదేవ్ ఆర్యా, నాబార్డ్ డీడీఎం నిఖిల్, యూబీఐ ఆర్.ఎం వికాస్, జిల్లా వ్యవసాయ, ఉద్యానవనం, పశు సంవర్ధక, పరిశ్రమలు మరియు మత్స్య మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల మెనేజర్లు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ పంపింగ్ స్టేషన్ అత్యద్భుతం

- బీఎస్సీ ఫైనల్ ఇయర్ ఫిజిక్స్ విద్యార్థులు



నవతెలంగాణ-తొగుట

మల్లన్న సాగర్ పంపింగ్ స్టేషన్ అత్యద్భుతమని బీఎస్సీ ఫైనల్ ఇయర్ ఫిజిక్స్ విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామ సమీపంలో మల్లన్న సాగర్ ప్రాజెక్టు వద్ద అండర్ గ్రౌండ్ పంపు హౌస్‌ను సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బీఎస్సీ ఫైనల్ ఇయర్ ఫిజిక్స్ విద్యార్థులు స్టడీ ప్రాజెక్ట్‌లో భాగంగా మల్లన్న సాగర్ పంపింగ్ స్టేషన్ కేంద్రాన్నీ సందర్శించారు. డీఈఈ చెన్ను శ్రీనివాస రావు విద్యార్థులకు టన్నెల్ నిర్మాణము, వాటర్ లిఫ్ట్ సిస్టమ్, మోటార్ హెచ్చి సామర్థ్యము, శక్తి పరివర్తనం తదితర అంశాలని చాలా చక్కగా, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేటట్లు వివరించారు. సుమారు 57000 హార్స్ పవర్ సామర్థ్యం గల మోటార్ల సహాయంతో విద్యుత్ శక్తిని యాంత్రి క శక్తిగా మార్చి, పెద్ద పెద్ద బ్లేడ్ల (రోటేటర్లు) కలయికతో నిర్మించిన పంపుల సహాయంతో ఈ యాంత్రిక శక్తినుపయోగించి వాటర్ ని పంపింగ్ చేసి మల్లన్న సాగర్ ప్రాజెక్టులో నీటిని ఎత్తిపోయడం జరుగు తుందన్నారు. ఈ క్షేత్ర పర్యటనలో గైడ్ టీచర్ బి.కృష్ణయ్య, పరిశోధన విద్యార్థులు వి. శివాని, కీర్తన, ఒగ్గు బీరప్ప, పూజిత, వెన్నెల, మానస, సార్థక్, కార్తీక్, అనిల్ ఎన్నో విషయాలను అవగాహన చేసుకున్నారు.అనంతరం హైడ్రో పవర్ ప్లాంట్ డిఇఇ కి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయ ఉనికి కోసమే ఎమ్మెల్యేపై ఆరోపణలు

నవతెలంగాణ-బెజ్జంకి



వరేస్తే..ఉరేసుకున్నట్లేనని గత ప్రభుత్వం ఆంక్షలు విధించిందని, భూగర్భ జలాలు అడగంటుండడంతో సాగునీరుకు పంటలు ఎండుముఖం పడుతున్నాయని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిర్లక్ష్యం వల్లే పంటలు ఎండిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపణలు చేయడం మళ్లీ ఆయన రాజకీయ ఉనికి కోసమేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రంగనాయక జలాశయ ఎస్5 సాగు కాల్వ, అన్నపూర్ణ జలాశయ నుంచి డీ7 సాగు కాల్వ వద్ద గేజిట్ లేకుండా నిర్మించుకున్న సాగు కాల్వను మండల కాంగ్రెస్ శ్రేణులు స్థానిక రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రత్నాకర్ రెడ్డి మాట్లాడారు. రంగనాయక జలాశయం నుంచి వచ్చే ఎస్ 5 సాగు కాల్వ నిర్మాణం పనులను పూర్తి చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిదన్నారు.ఎస్5 సాగు కాల్వ నిర్మాణానికి భూసేకరణ పూర్తి చేయలేదని, నిలిచిపోయి సాగు కాల్వను చూపించి ఎమ్మెల్యే అశ్రద్ధ వహిస్తున్నాడనడం ప్రజలను, రైతులను మళ్లీ మోసం చేయడమేనన్నారు. ఎమ్మెల్యేగా పని చేసిన కాలంలో అధికారంతో మాజీ ఎమ్మెల్యే రసమయ బాలకిషన్ తన ఇష్టానుసారంగా వ్యవహరించి తన ఫాంహౌసులోని పంటల సాగుకు డీ7 సాగు కాల్వ నుంచి ఉప కాల్వ నిర్మించుకున్నాడని ఆరోపించారు. భూగర్భ జలాలు అడుగంటుతూ పంటలు ఎండుముఖం పడుతున్నాయని, పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేలా మరింత కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లిపై అర్థరహితమైన ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పోచయ్య,గూడెల్లి శ్రీకాంత్,జెల్లా ప్రభాకర్,శెట్టి రాజు,పోలిరెడ్డి మధుసూదన్ రెడ్డి,కొరికొప్పుల సంపత్, మాజీ సర్పంచులు దోనే నర్సయ్య,రావుల నర్సయ్య,కనగండ్ల రాజమల్లు,రైతులు హజరయ్యారు

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్







నవతెలంగాణ-చేర్యాల

అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ.. అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టైన వారిలో బీఆర్ ఎస్వీ చేర్యాల పట్టణ అధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం, నాయకులు పుల్ల రవి కుమార్, పారం బాను, పొన్న కృష్ణ, మహేష్, బీఆర్ఎస్ యూత్ నాయకులు అవు శెర్ల కిషోర్, తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట: చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ పిలుపులో భాగంగా ముందస్తుగా పోలీసులు బీఆర్ఎస్వీ నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.

నవతెలంగాణ-నంగునూరు : చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ పిలుపు మేరకు నంగునూరు మండల బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు, ధర్నాలు చేయొద్దంటూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నేడు చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే. నంగునూరు మండల బీఆర్ఎస్వీ నాయకులను రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు బిక్షపతి నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి డిమాండ్ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-అక్కన్నపేట

కేశవాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు సైబర్ నేరాల గురించి అక్కన్నపేట ఏఎస్ఐ రామ్మూర్తి, హుస్నాబాద్ షీ టీ బృందం వారు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు సైబర్ నేరాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవదన్నారు. విద్యార్థి దిశ చాలా కీలకమన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ విజయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందజేత







నవతెలంగాణ-కొండపాక

ఎలాంటి తడబాటు లేకుండా భయపడకుండా పరీక్షలను రాసి అత్యధిక మార్కులు సాధించాలని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ సహకారంతో ఎగ్జామ్ ప్యాడ్స్ ఎగ్జామ్ మెటీరియల్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మరో మూడు రోజుల్లో పరీక్షలు జరగబోతున్నాయని ఎలాంటి ఆందోళనకు గురికాకుండా సమయానికి వెళ్లి పరీక్షలు రాసి అధిక మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: విద్యార్థులు బాల్యంలోనే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం వైపు పాయనించాలని చేబర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చేబర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులను చేబర్తి మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్‌తో కలసి అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహారావు, రవీందర్ రావు, రమకాంతరావు, విశ్వేశ్వర రావు, వెంకటయ్య, గౌతమి, రాజయ్య, అంజలి,విద్యార్థులు , తదితరులున్నారు

నవతెలంగాణ-దుబ్బాక: విద్యార్థులు చదువుతోపాటు విభిన్న రంగాల్లో రాణించాలని ఎంఈఓ, పాఠశాల హెచ్ఎం జోగు ప్రభుదాస్ అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ విద్యుత్ ఏఈ బోయ రాములు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట :చిన్నకోడూరు మండల పరిధిలోని పెద్దకోడూర్ ఉన్నత పాఠశాలలో బట్టు ఎల్లేష్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్స్ అందించినట్లు ఎంఈఓ యాదవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయ బృందం, ముత్తి మహేశ్, పంజల రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

అబద్ధాలతో రాజ్యమేలుతున్న రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి అబద్దాలతో రాజ్యమేలుతున్నాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, ఎల్లారెడ్డి, శేఖర్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ.. తెలంగాణ మహిళలను కోటీశ్వరులు చేస్తానని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. గెలుపు పై నమ్మకం లేకపోవడంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తాలేదని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి రాజీవ్ యువశక్తి పథకం ద్వారా విడుదల చేసిన రూ.600 కోట్లు కాంగ్రెస్ కార్యకర్తలకు అని చెప్పడం సిగ్గుచేటన్నారు. పేద యువతకు అందాల్సిన లబ్ధిని పక్కతోవ పట్టిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజలు మెచ్చే పాలన కొనసాగించాలని హితువు పలికారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అరవింద్ రెడ్డి, ఆంజనేయులు, సయ్యద్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రాయపోల్



మద్యం మత్తులో కుటుంబ కలహాల వల్ల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథన ప్రకారం వివరాలు.. మండల కేంద్రానికి చెందిన గూని ఎల్లం (40) వ్యవసాయం, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఎల్లం కూలి పనికి వెళ్లి వస్తూ మద్యం మత్తులో భార్య నవనీతతో గొడవ పడుతున్నారు. సోమవారం రాత్రి కూడా అదే విధంగా భార్యాభర్తలు గొడవపడ్డారు. అర్ధరాత్రి ఎల్లం ఇంట్లో నుండి వెళ్లిపోయి వారి వ్యవసాయ పొలం వద్ద వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి ఎల్లం ఆచూకీ కోసం వెతకగా వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి తరలించారు. మృతుడి భార్య నవనీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం





నవతెలంగాణ-గజ్వేల్

అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింప చేయడం చారిత్రాత్మక నిర్ణయం కాగా, రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభోత్సవానికి కృతజ్ఞతగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గజ్వేల్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు స్పష్టం చేశారు. బీసీ బిల్లు ఆమోదంతో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రాధాన్యత దక్కను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును శాసనసభ సమావేశాల్లో ఆమోదించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు యండీ. ఇమ్రాన్ తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత క్యాబినెట్‌లో ఆమోదముద్ర వేయడం శుభపరిణామని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ ఏఐసీసీ అగ్ర యువ నాయకులు రాహుల్ గాంధీ సూచన ఆలోచన నేడు కార్యరూపం దాల్చడం శుభ పరిణామని తెలియజేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన తో పాటు బడుగు సదానందం, బొజ్జ గోపి, రాములు, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపేట

ప్రజలకు ఇచ్చిన మాట మేరకు బిసి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశ పెట్టినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముస్తాబాద్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ ఫ్లెక్సీకి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే వెనక్కి తగ్గదని, ఇచ్చిన మాట నిలబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తాదని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో బీసీలను కేసీఆర్ అణిచి వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, సాకి ఆనంద్, పయ్యావుల ఎల్లం, ముద్దం లక్ష్మి, పూజల గోపికృష్ణ, చాంద్, షాబుద్దీన్, దాస అంజయ్య, వహాబ్, అజ్మత్, సంతోష, వనజ, మంద పాండు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు

నవతెలంగాణ-రాయపోల్



బీసీ కార్పొరేషన్ కార్యాలయం హైదరాబాదులో చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన పలు అంశాలపై చర్చించామని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శేషికాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించారన్నారు. ఈ పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోలన్నారు. అభి వృద్ధిలో వెనుకబడిన దౌల్తాబాద్, రాయపోల్ మండలాలలోని బీసీ నిరుద్యోగ యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రాజీవ్ యువశక్తి పథకం ద్వారా రుణాలు ఇచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. దానికి బదులుగా బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ సానుకూలంగా స్పందించారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేయాలి

- ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు మైసరాములు మాదిగ



నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మైసరాములు మాదిగ అన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన దీక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగాలన్ని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే నియామకాలు చేయాలని అన్నారు. ఎస్సీ రిజర్వుడ్ కేటగిరిలోని ఉద్యోగాలన్ని ఏక పక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందన్నారు. ఈ దీక్షను ఎంఈఎఫ్ నాయకులు యాదగిరి మాదిగ, నాగభూషణం మాదిగ, డ్యాగ నవీన్ మాదిగ పిల్లి రాములు మాదిగ, భూరుగుపల్లి మహేష్ మాదిగ, యాదన్న మాదిగలు విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గజ్వేల్ ఉబ్బని ఆంజనేయులు మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి శ్రీహరి, సింధు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ మహేష్, మాదిగ ములుగు మండల అధ్యక్షులు ఆదాస్ మహేష్మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన 'కొమ్ము'

నవతెలంగాణ-గజ్వేల్



బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందినందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామని సిద్దిపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంచి నిర్ణయం తీసుకుందన్నారు. వచ్చే అన్ని ఎన్నికల్లో బీసీలకు 42 శాతం టికెట్లు ఇవ్వాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అవిశ్రాంత పోరాటం ఫలితంగా బీసీ రిజర్వేషన్ల పెంపు జరిగిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో చట్టసభలో బీసీల రిజర్వేషన్ సాధనకు పునరంకితం జరుగుతుందన్నారు.

సీఎంకు ధన్యవాదాలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మర్కుక్



రాజీవ్ యువ వికాసం పేరుతో రూ.6వేల కోట్లతో రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటి సీఎం బట్టి విక్రమార్కలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు మర్కుక్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చిరబోయిన ఆనంద్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురైన నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం సబ్సిడీతో లోన్ అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర మంత్రులకు , ఎమ్మెల్యేలకు , ఇంచార్జి మంత్రి, బీసీ కమిషన్ చైర్మన్ ఎస్సీ కమిషన్ చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

200 వారాలకు చేరిన పులిహోర పంపిణీ




నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న పులిహోర పంపిణీ 200 వారాలకు చేరుకుంది. ఈ రోజు ఆర్యవైశ్య యువ నాయకుడు కైలాస ప్రశాంత్ కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు భద్రయ్య, నోముల మహేందర్,కైలాస ప్రశాంత్, సిద్ది రాములు,గంగిశెట్టి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నాచగిరి నాచగిరి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

-నేటి నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలు



నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా రెండో యాదాద్రిగా పేరొందిన నాచగిరి లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో నేటి నుంచి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, స్వాగత తోరణాలకు పచ్చని తోరణాలు, ఆలయ సముదాయానికి రంగులు వేసి పూల మాలలతో అలకంరిస్తున్నారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాలకు వివిధ జిల్లాలనుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. ఈ మేరకు ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాలకు హాజరు కావాలని ప్రముఖులకు, రాజకీయ నాయకులకు ఆహ్వానపత్రికలను అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

కళ్యాణ తలంబ్రాల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ డిపో కార్యాలయంలో మంగళవారం శ్రీ భద్రాచల సీతారాముల కళ్యాణ తలంబ్రాల పోస్టర్ ను డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు భద్రాచలం వెళ్లలేని వారు హుస్నాబాద్ బస్టాండ్ నందు కార్గో ఆఫీస్ లో పేరు నమోదు చేసుకుంటే భద్రాచలంలో జరుగు సీతారాముల కల్యాణ కళ్యాణ తలంబ్రాలు అందిస్తామన్నారు. రూ 151 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

-మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి లచ్చయ్య (50) మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆర్థిక సాయం అందజేశారు. పాములపర్తి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, నాయకులు తాడెం గణేష్, చెక్కల రాములు, మ్యాకల శ్రీనివాస్, కుమ్మరి పోచయ్య, సత్తయ్య ఎల్లయ్య, బాలస్వామి, తదితరులున్నారు.

మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

- లేని యెడల ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటాం
- మాజీ సర్పంచ్‌ల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు డిమాండ్



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను విడుదల చేయలని సర్పంచ్‌ల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముందు గన్ పార్క్ వద్ద ప్రెస్ మీట్ పెట్టి అసెంబ్లీ వద్ద మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రం అందజేసారు. సర్పంచ్ల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బొడ్డు నరసింహులు యాదవ్ మాట్లాడుతూ.. సర్పంచ్ల పెండిగ్ బిల్లులు ఈ బడ్జెట్లో పెట్టాలని సర్పంచ్లు ఇక్కడికి వచ్చారన్నారు. ప్రభుత్వం మొండి వైఖరితో సర్పంచుల ఉద్యమాన్ని అణిచివేయాలని, అరెస్టు చేయించడం సరి కాదన్నారు. ప్రతి సర్పంచ్ ఎంతో కష్టపడి ఊరుని అభివృద్ధి చేస్తే పోలీసుల చేత అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఇప్పటికైనా సర్పంచ్ల బిల్లులు విడుదల చేయకపోతే ప్రతి సర్పంచ్ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను ఊర్లలో రానివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రజలతో కలిసి మీ అవినీతిని బయటపెడతామన్నారు. అరెస్ట్ అయినవారు సుర్వి యాదయ్య గౌడ్, నాగయ్య, ప్రభాకర్, రాగయ్య, మల్లయ్య, వన్నె పద్మారెడ్డి, మెగరాజు, మొదలైన సర్పంచులు తదితరులున్నారు.

రాయపోల్, తిమ్మక్‌పల్లి గ్రామాల శివారులో చిరుత కలకలం

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి

నవ తెలంగాణ-రాయపోల్



రాయపోల్-తిమ్మక్‌పల్లి గ్రామాల మధ్య ఉన్న గల్వాని చెరువు ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి రెండు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయపోల్ - తిమ్మక్ పల్లి గ్రామాల మధ్య ఉన్న గల్వాని చెరువు ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు చెరువు పక్కన వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు తెలిపారు. చిరుత పులి ఎప్పుడు ఒకే చోట నివాసం ఉండదని తరచూ తిరుగుతుంటుందని తెలిపారు. గల్వాని చెరువు దగ్గరగా వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు గొర్రెలు మేకలు, పశువులను పోలాల వద్ద ఉంచకుండా ఇండ్లలోకి తీసుకొచ్చుకోవాలన్నారు. రాయపోల్ - తిమ్మక్ పల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ, పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులెవరూ పొలాల చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చెలుకలపల్లి గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపేట



చిన్నకోడూరు మండలం చెలుకలపల్లి గ్రామాన్ని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ మంగళవారం సందర్శించారు. అనంతగిరి రిజర్వాయర్ పక్కనే ఉండడంతో ఇండ్లలోకి పాములు, విష పురుగులు వస్తున్నట్లు గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని సమస్యలన్నీ ఆయనకు గ్రామస్తులు వివరించారు. గ్రామంలోని కాలినడక నడుస్తూ సమస్యలన్నీ అడిషనల్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలియజేశారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్:ఆర్థిక పరిస్థితి బాగాలేక గొర్లను అమ్మేయడంతో, గొర్లను అమ్మేశారని మనస్థాపానికి గురై బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట పట్టణ శివారులో చోటు చేసుకుంది. సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ కథనం ప్రకారం.. స్థానిక నర్సాపూర్‌లో నివాసం ఉంటున్న బండారి పోశవ్వ (60) తమకు ఉన్న గొర్లను పెద్దవాగు వైపు ప్రతి రోజు తీసుకెళ్లి కాసేది. తమ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో తమకు ఉన్న గొర్లను అమ్మేయడంతో ఇదే విషయమై పోశవ్వ బాధపడుతుండేది. ఈ నెల 16వ తేదీన పోశవ్వ తన భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా ఏలాంటి ఆచూకి లభించలేదు. ఈ క్రమంలో మంగళవారం నర్సయ్య వ్యవసాయ బావిలో మృతదేహం ఉన్నట్లు స్థానికుల ద్వారా విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి వెళ్లి చూడగా బావిలో పడి పోశవ్వ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. గొర్లు అమ్మడంతో మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది తన తల్లి బావిలో దూకి చనిపోయినట్లు మృతురాలి కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

-అడిషనల్ కలెక్టర్ గరీమా అగ్రవాల్

నవతెలంగాణ-దుబ్బాక



18 ఏళ్లు నిండిన యువత నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్, దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరీమా అగ్రవాల్ అన్నారు. ఓటరు నమోదుకు అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు, రాజకీయ నాయకులకు సూచించారు. మంగళవారం దుబ్బాకలోని ఐఓసీ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీల నేతలతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో ఈ.సంజీవ్ కుమార్,ఎంపీడీవో వీ.భాస్కర శర్మ, ఆర్ఐ నరేందర్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

-జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వినోద్

నవతెలంగాణ-దుబ్బాక



ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వినోద్ అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం హబ్సీపూర్‌లో మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు వండాలని, క్వాలిటీతో కూడిన కిరాణా సరుకులు, కూరగాయలనే కొనుగోలు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

టెన్త్ ఫలితాల్లో సత్తా చాటాలి

-మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్

నవతెలంగాణ-దుబ్బాక



పదో తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటాలని, ఉత్తమ ర్యాంకుల్ని సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని రాష్ట్ర మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో పాఠశాల రికార్డులు, తరగతి గదులు, ల్యాబ్ గదులను పరిశీలించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నైన్త్ క్లాస్ విద్యార్థి హర్షవర్ధన్ ను అభినందించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ ఎస్.బుచ్చిబాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆర్థిక సదస్సు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు, తూప్రాన్ రోడ్ బ్రాంచ్‌లో ఆర్థిక సదస్సు నిర్వహించినట్లు రీజనల్ బ్యాంకు మేనేజర్ ఉదయ్ కిరణ్ తెలిపారు. మంగళవారం ప్రధాన మంత్రి జీవనజ్యోతీ యోజన, సురక్ష్య భీమా యోజన పథకలా ద్వారా ప్రయోజనం ఈ కార్యక్రమంలో హౌస్ లోన్ కస్టమర్ ఐనా అనంతోజు దినేష్ కుమార్ రూ. 35 లక్షల రుణాన్ని తీసుకున్నారన్నారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో చనిపోవడం జరిగిందన్నారు. అందుకుగాను రూ. 35 లక్షల క్లెయిమ్స్ ను నామినీకీ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ రజాక్ పాషా, విమల్, బ్రాంచ్ మేనేజర్ నాగరాజు,బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వీ నాయకుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ-బెజ్జంకి

విద్యార్థుల ఫీజులు విడుదల చేయాలని తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి మండలంలోని బీఆర్ఎస్‌వీ నాయకులు తరలివెళ్లకుండా మంగళవారం యువజన విభాగం అధ్యక్షుడు, విద్యార్థి మండలాధ్యక్షుడు బిగ్గుల మోహన్, చాతవేని మహేష్, కల్లూరి అజయ్, బొనగిరి నవీన్ కత్తి అనిల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు.

బావిలో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

స్నానాకి వెళ్లి బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట రూరల్ మండల్ మాచాపూర్ గ్రామంలో జరిగింది. ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల.. గంబీరావుపేట గ్రామానికి చెందిన జంగా సందీప్(23) రెండ్రోజుల క్రితం మాచాపూర్ గ్రామంలో తన బంధువుల ఇంటికి గృహప్రవేశం గురించి వచ్చాడు. సంకటి వెంకటి వ్యవసాయ బావి వద్దకు స్నానం చేయడానికి వెళ్లి కాలు జారీ బావిలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటీలో మునిగి చనిపోయినాడు. గ్రామస్థుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎస్సై అపూర్వ రెడ్డి గజ ఈతగాళ్ల సహాయంతో బావిలో గాలించి మృతుని బయటకు తీసుకురావడం జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టార్‌పై చర్యలు తీసుకోవాలి

201

4గుంటల భూమిని 12 గుంటలుగా చేసి తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న కుటుంబీకులు. అక్రమ రిజిస్ట్రేషన్‌పై చర్యలు తీసుకోవాలని బాధితులు ఆందోళన

నవతెలంగాణ-మనోహరాబాద్

భూ రిజిస్ట్రేషన్‌లో అక్రమాలకు పాల్పడుతూ తక్కువగా ఉన్న భూమిని ఎక్కువగా చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేసిన సబ్ రిజిస్టార్‌పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ బాధితులు సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన సంఘటన తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మంగళవారం జరిగింది వివరాల ప్రకారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బైపాస్ రోడ్డులో గల సర్వే నంబర్ 97 లో నాలుగు గుంటల భూమిని 12 గుంటలుగా చూపించి ఒకే భూమిని 3 సార్లు తూప్రాన్ సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్లు చేసినట్టు బాధితులు ఆరోపించారు.. తూప్రాన్ మున్సిపల్ పరిధి రావెళ్లి గ్రామానికి చెందిన బూర్గుల వెంకటమ్మకు పెద్దల అస్థి ద్వార సంక్రమించిన 97 రు సర్వే నంబర్‌లో బైపాస్ రోడ్డు విస్తరణలో పోయిన భూమికి రెండు సార్లు నగదు చెక్కుల రూపంలో డబ్బులు పొందారు. మిగిలిన 4 గంటల భూమి ప్రోహిబోషన్ లో ఉంటే కలెక్టర్ ను సంప్రదించి క్లియరెన్స్ పొంది నాలా కన్వర్షన్ చేయించుకొని అట్టి స్థలానికి తూప్రాన్ మున్సిపల్‌లో ఎం.అర్.రెడ్డి దాబాధాబ హెూటల్ ఏర్పాటు చేశారు. అట్టి 4 గుటల భూమికి 2025 జనవరి 16న డోర్ నెంబర్ 3-65/2/బి తో 610 గజాల స్థలంను బూర్గుల వెంకటమ్మ తన సొంత కొడుకు బూర్గుల పాపిరెడ్డి పేర డాక్యుమెంట్ నెంబర్ 158/2025 ద్వార గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. కాగా అదే రోజు డోర్ నెంబర్ 3-65/2/బి/పార్ట్ తో 245 గజాల స్థలంను డాక్యుమెంట్ నెంబర్ 159/2025 తో బూర్గుల ఉపేందర్ రెడ్డి పేర సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. దీనితో ఉన్న భూమి కంటే రెండింతలు స్థలం రిజిస్ట్రేషన్ చేయించింది అనుకుంటే 2025 ఫిబ్రవరి



12వ తేదీన డాక్యుమెంట్ నెంబర్ 560/2025 తో బూర్గుల దేవేందర్ రెడ్డి పేర సర్వే నంబర్ 97రు ఓపెన్ ప్లస్ నాలుగు గుంటలు 484 చదరపు గజాల స్థలం ను గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించింది. దీనితో ఆమె పేర ఉన్న నాలుగు గుంటలు ఉంటే దాదాపు 12 గు%శీ%టలకు ఫెక్ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారు. ఒకే స్థలానికి మూడు సార్లు రిజిస్ట్రేషన్ చేసిన తూప్రాన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం బాధితులు ఆందోళనకు దిగారు.

డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-నర్సాపూర్

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారానగర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం జరిగిన రిలే నిరాహార దీక్షలో మాజీ కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, గోడ రాజేందర్, నాయకులు బాలరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు తదితరులు కూర్చున్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు గణపతి బయోపిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలోని కాంట్రాక్టర్ గౌస్ భాయ్ ఇఫ్తార్ విందు మంగళవారం ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతోపాటు భోజనాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు విందు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని గౌస్ భాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోల్ సాబ్, హాజీ, అజీమ్, హకీమ్, అయూబ్, ముస్లిం సోదరులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోటి తలంబ్రాల దీక్షలో చైర్మెన్ బల్లి శ్రీనివాస్ దంపతులు



నవతెలంగాణ-మర్కుక్

భద్రాచలం సీతా రాముల కళ్యాణానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో అంగడికిష్టాపూర్ గ్రామంలో గల ఉమా మహేశ్వర దేవాలయ చైర్మెన్ బల్లి శ్రీనివాస్ గుప్తా కుటుంబ సభ్యులు పాల్గొన్ని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను మంగళవారం వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కళ్యాణానికి వెళ్లడం, పుణ్య కార్యక్రమంలో తాము బాగాస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు.

దరఖాస్తుదారులు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బెజ్జంకి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి మంగళవారం తెలిపారు. మార్చి 31 వరకు ప్రభుత్వం రాయితీ అవకాశాన్ని కల్పించిందని పంచాయతీ కార్యదర్శి వెల్లడించారు

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



నవతెలంగాణ- జోగిపేట

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆందోల్ మండల పరిధిలోని చింతకుంట గ్రామ శివారులో మంగళవారం రాత్రి చోటు చసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్ఐ పాండు కథనం ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. జోగిపేటకు చెందిన పెద్ద బోయిన సాయి (25) చింతకుంట నుండి తన బైక్ పై వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టినట్లు ఆయన తెలిపారు. దీంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సీట్ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-పటాన్ చెరు

సంగారెడ్డి జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర/ బాలికల పాఠశాలల్లో 6, 7, 8 ,9 తరగతులలో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కొరకు విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐనోల్,అల్లదుర్గ్ గురుకుల ప్రిన్సిపల్ బి స్రవంతి తెలిపారు. ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏప్రిల్ 20వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. రూ.150 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.హాల్ టికెట్లు ఏప్రిల్ 15న డౌన్ లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ 20న పరీక్ష నిర్వహించినట్లు మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవ రణలో పదో తరగతి విద్యా ర్థులకు వీడ్కోలు సమావేశం హెచ్ఎం గురునాథ్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మండల విద్యాధికా రి మారుతి రాథోడ్, పాఠశాల ఏఏపీసి చైర్మన్ రామేశ్వరి, మాజీ ఎంపీటీసీ నల్లవల్లి మల్లిక శ్రీనివాస్ రెడ్డి పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ హెచ్ఎం పలువురు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మొదటి రెండవ స్థాయిలో ఫలితాలు సాధించిన వారికి పాఠశాల చైర్మన్ తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం గురునాథ్, మాజీ ఎంపీటీసీ మల్లిక శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు తిరుపతి రెడ్డి, నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, జైసింగ్, శ్వేత, సంగమేశ్వర్, విద్యార్థులు ఉన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ.లక్ష విరాళం



-కల్వకుంట్ల వంశీధర్ రావు చేయూత

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన నంగునూరులోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కల్వకుంట్ల వంశీధర్ రావు రూ.లక్ష విరాళం అందజేశారు. అభి ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు మంగళవారం సిద్దిపేటలో వంశీధరరావును కలిసి ఆలయ పునర్నిర్మాణానికి చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన వంశీధరరావు వెంటనే తన వంతు విరాళం ప్రకటించి, ఆలయ కమిటీ సభ్యులకు డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెతుకు హనుమంతా రెడ్డి, గాడి పల్లి మల్లారెడ్డి, చౌడు చెర్ల వెంకట్రామిరెడ్డి, బూరుగు శ్రీనివాస గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

సరస్వతీ శిశు మందిర్‌లో కోటి తలంబ్రాల దీక్ష



నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల దేవస్థాన కోటి తలంబ్రాల దీక్ష మంగళవారం సరస్వతీ శిశు మందిర్‌లో శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు నిర్వహించారు. భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అక్కడే అందజేసి రామ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు గుండు గాయత్రీ, రజిత, భవాని, అక్షర, ప్రణయ, లావణ్య, అంజలి పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఐ



నవతెలంగాణ-తొగుట

ఆత్మహత్య చేసుకున్న దంపతుల కుటుంబ సభ్యులను తొగుట సీఐ పరామర్శించారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారం ఆత్మహత్య చేసుకున్న దంపతులు కెమ్మ సారం భాగ్యలక్ష్మి - నాగరాజు కుటుంబ సభ్యులను తొగుట సీఐ లతీఫ్, ఎస్ఐ రవికాంత్ రావు, పోలీస్ సిబ్బందితో కలిసి పరామర్శించి, గ్రామ వీపీఓ సీహెచ్ రాజు, సీఐ లతీఫ్ వారి పిల్లలకు రూ.5వేల ఆర్థిక అందించారు. భవిష్యత్తులో వారికి విద్యా భరోసా నిమిత్తం వారి బంధువులకు సలహాలు, సూచనలు చేశారు. దీనిపై గ్రామ ప్రజలు సిఐ, ఎస్ ఐ, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ



నవతెలంగాణ-తొగుట

బెజ్జనమైన ప్రశాంత్ మృతి చెందడం బాధాకరమని యువజన నాయకులు బండారు రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బెజ్జనమైన ప్రశాంత్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. యువకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాత్కుల వెంకటయ్య, కంకణాల బాలకృష్ణ, మిద్దె రాజు, మిద్దె లక్ష్మణ్, మిద్దె రాజు, కత్తుల నరేష్, నాగుల పల్లి తదితరులు పాల్గొన్నారు.

పీపీగా నియమితులైన ఆత్మరాములుకి ఘన సన్మానం



నవతెలంగాణ-సిద్ధిపేట : సిద్దిపేట డీసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సిద్దిపేట బార్ అసోసియేషన్‌లో జిల్లా కోర్టు పీపీగా నియమితులైన సాదుల ఆత్మ రాములుని శాలువాతో సన్మానించి, మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ కుంభం జీవన్ రెడ్డి, వైస్ చైర్మెన్ సి.హెచ్ జనార్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బైరి ప్రవీణ్ కుమార్, సెక్రటరీ సి.హెచ్ కనకయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ జనార్ధన్ రెడ్డి, సెక్రటరీ మంతురి సత్యనారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా అదనపు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సాదుల ఆత్మ రాములును కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోలు రాజ్ బహదూర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తిప్పని రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడు రంగు అశోక్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, సందె బోయిన తిరుపతి, వంశీ తదితరులు మంగళవారం ఆత్మరాములును కలిసి అభినందించి శాలువా కప్పి సన్మానం చేశారు.